అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 14 ఏప్రిల్ 2025 పేజీలు : 04

# నాడు విద్యార్థిగా..ఇప్పుడు ముఖ్య అతిథిగా..!

- చదువుకున్న ఇనిస్టిట్యూట్‌లో కాన్వోకేషన్‌కు ముఖ్య అతిథిగా మంత్రి పయ్యావుల కేశవ్
- మన స్టోరీను మనమే రాసుకొని సక్సెస్ అవ్వాలని విద్యార్థులకు మంత్రి పయ్యావుల కేశవ్ పిలుపు


విద్యార్థికి ఎంబీఏ పట్టా అందిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్


జ్ఞాపికను అందుకొంటున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

నాడు ఎంబీఏ డిగ్రీ పట్టా తీసుకున్నచోటే తిరిగి విద్యార్థులకు డిగ్రీ, పీజీ పట్టాలను ప్రధాన చేశారు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్. బెంగళూరులోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ (ఎంఏహెచ్‌ఈ) యూనివర్సిటీలో శనివారం రాత్రి జరిగిన 39వ వార్షిక పట్టాల ప్రధానోత్సవం (కాన్వోకేషన్) వేడుకలకు మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్య అతిథిగా హాజరై డిగ్రీ, పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేసి అరుదైన గౌరవం పొందారు. వివరాల్లోకి వెళితే...

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దాదాపు 35 సంవత్సరాల క్రితం బెంగళూరులోని మణిపాల్ అకాడమీ ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్ యూనివర్సిటీలో ఎంబీఏ డిగ్రీ పూర్తి చేశారు. ఈక్రమంలో శనివారం యూనివర్సిటీలో జరిగిన కావ్వోకేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేయగా ఆయన్ను యూనివర్సిటీ బాధ్యులు ఘనంగా సత్కరించారు. దేశంలోనే టాప్-20 బిజినెస్ స్కూల్ జాబితాలో ఎంఏహెచ్‌ఈ ఒకటికాగా గత ఏడాది జరిగిన కాన్వోకేషన్ వేడుకలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముఖ్య అతిథిగా హాజరుకాగా ఇప్పుడు ఆ అరుదైన గౌరవం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు లభించింది. విద్యార్థుల కేరింతలు, ఆనందోత్సహాల నడుమ మంత్రి పయ్యావుల కేశవ్ నాడు విద్యార్థిగా అక్కడ గడిపిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కఠిన సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉండాలని, జీవితంలో ప్లేబుక్, గైడ్ లాంటివి ఉండవన్నారు. ఎదురయ్యే సమస్యలను చాకచక్యంగా అధిగమిస్తూ సక్సెస్ సాధించాలన్నారు. రిస్క్ తీసుకునే మనస్తత్వాన్ని అలవర్చుకోవాలని, మన స్టోరీను మనమే రాసుకోని సక్సెస్ అవ్వాలని, ఎదుటివారు చెప్పేది విని వారి ఆలోచనలకు గౌరవం ఇవ్వాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ అనేవి అన్నింటికంటే చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ వాటిని పెంచుకోవాలని సూచించారు. రాజకీయాల్లో తాను సునాయాసంగా ఎదగలేదని చాలా సవాళ్లను ఎదుర్కొన్నానని ఎంతోమంది సీనియర్ నాయకులతో పోటీపడి పైచేయి సాధించగలిగానని మంత్రి పయ్యావుల కేశవ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# వైసీపీ పార్టీ పై మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఎఫెక్ట్

- 11 మంది పోలీసు అధికారులు సస్పెండ్ - గోరంట్ల మాధవ్ ఎందుకలా చేశాడు?
- మాజీ ఎంపీ గోరంట్ల మాధవ పట్ల పోలీసుల నిర్లక్ష్యమే కారణమా?
- రాప్తాడు నియోజకవర్గంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మధ్య విభేదాలు

**అనంతపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త బ్యూరో**



ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసిపి తరపున ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు ఉన్న హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ విషయం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఐ టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ సోషల్ మీడియాలో వైసిపి అధినేత సతీమణి వైయస్ భారతి పై సోషల్ మీడియాలో చేసిన కామెంట్లపై రాష్ట్రంలో కూటం ప్రభుత్వం తీవ్రంగా స్పందించి చేబ్రోలు కిరణ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంతో పాటు కటకటాలోకి నెట్టింది. మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తే ఎవరి పైన అయినా కఠిన చర్యలు తీసుకుంటామని ఒక హెచ్చరిక చేసే విధంగా చంద్రబాబు సర్కార్ చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో చేబ్రోలు కిరణ్ అరెస్ట్ చేసి తీసుకొని వెళ్లే సమయంలో వైసిపి నాయకుడు, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యవహరించిన తీరు వివాదాస్పతమైంది. గోరంట్ల మాధవ్ గతంలో ఒక పోలీస్ అధికారిని భావించి పలు సందర్భాల్లో పోలీసులు సున్నితంగా వ్యవహరించి చేబ్రోలు కిరణ్ ను తీసుకెళ్లే సమయంలో తమకు అడ్డు రావద్దని చెప్పిన దృశ్యాలు, గోరంట్ల మాధవ్ అడ్డుకున్న దృశ్యాలు సోషల్ మీడియాలో చర్చ నీ అంశం అయ్యాయి. ఈ సంఘటన నేపథ్యంలో గోరంట్ల మాధవ్ పై కేసు నమోదు చేయడం, ఆ తర్వాత అరెస్ట్ చేయడం, కోర్టుకు హాజరు పరచడం, రాజమండ్రి జైలుకు శుక్రవారం తరలించిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఎందుకు చేబ్రోలు పై దాడి విషయంలో ఎక్కువ హడావిడి చేశారు? నిజంగా తమ నేత పై ఆరోపణ చేసినందుకేనా? లేక పార్టీ పార్టీ ముఖ్యుల వద్ద క్రెడిట్ కొట్టేందుకే అన్నది ప్రశ్నాత్మకంగా ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాప్తాడు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి,మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ మధ్య ఆధిపత్య పోరు ఉంది. రాప్తాడు నియోజకవర్గంలో పట్టు కోసం ఆ రెండు వర్గాలు పోటీ పడుతున్నాయి. రాప్తాడు నియోజకవర్గం లోని రామగిరి ఎంపీపీ ఎన్నికల సమయంలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య గొడవలు, వైసీపీ ఎంపీటీసీలను పోలీసులు బెదిరిస్తున్నారని ఆరోపణలు వచ్చినప్పుడు పెనుగొండ పట్టణం, ఇతర ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పోలీసులపై దూసుకెల్లడం, ఇతర సమయాల్లోతనదైన శైలిలో వ్యవహరించి వైసిపి కార్యకర్తల్లో మైలేజీ సంపాదించినట్లు అభిప్రాయం ఉంది.. ఇందులో భాగంగా తాను కూడా హీరోగా వ్యవహరించి పార్టీ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి వద్ద పేరు తెచ్చుకునేందుకు చేబ్రోలు కిరణ్ పై పోలీసుల సమక్షంలో దాడి చేసేందుకు మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ యత్నించి ఉంటాడని అభిప్రాయం ఉంది. అయితే ఈ వ్యవహారం ఎంతోమంది పోలీసులకు, పోలీసు అధికారుల మెడకు చుట్టుకోవడం గమనిం చదగ్గ విషయం.. చేబ్రోలు కిరణ్ కదలికల పైన గోరంట్ల మాధవ్ కు పోలీసుల సమాచారం ఇచ్చారని, హాస్పటల్లో, ఇతర ప్రాంతాల్లో గోరంట్ల మాధవ్ ఫోన్ మాట్లాడుతుంటే పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలని, ఈ వ్యవహారంలో పలు సందర్భాల్లో పోలీసు అధికారులు సరైన రీతిలో స్పందించలేదని రాష్ట్ర ప్రభుత్వం భావించి 11 మంది పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకోవడం ఆ టాపిక్ గా మారింది. గోరంట్ల మాధవ్ ఎఫెక్ట్ ఎంతోమంది పోలీస్ అధికారులపై పడడం తెలుగు రాష్ట్రాల్లో చర్చిని అంశంగా మారింది. గోరంట్ల మాధవ్ వ్యవహారంలో పోలీసు అధికారుల సీరియస్....పోలీస్ సిబ్బందిపై దాడికి పాల్పడిన కేసులో నిందితుడు, వైఎస్సార్సీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను గుంటూరు కోర్టులో హాజరుపర్చే సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. దీనిపై విచారణకు గుంటూరు సౌత్ డీఎస్పీ భానోదయను నియమించారు. మాధవ్‌ను జీజీహెచ్‌లో వైద్య పరీక్షలకు తీసుకెళ్లినప్పుడు అక్కడ ఆయన ఫోన్‌లో మాట్లాడినా బందోబస్తు సిబ్బంది అడ్డు చెప్పలేదు. మీడియా ముందు ప్రవేశపెట్టే ముందు ముసుగు వేసుకోవటానికి నిరాకరించి, తనకే ముసుగు వేస్తారా అంటూ పోలీసులపై కన్నెర చేశారు. కోర్టు వద్ద పోలీస్ వాహనంలోంచి దిగి నేరుగా న్యాయస్థానంలోకి వెళ్లిపోయారు. ఇవన్నీ పోలీసుల వైఫల్యమేనని ఉన్నతాధికారులు ప్రాథమికంగా నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో ఆ రోజు బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ, ఎస్సైలు, సిబ్బంది నుంచి డీఎస్పీ భానోదయ వాంగ్మూలాలు నమోదు చేశారు. కస్టడీలో ఉన్న వ్యక్తికి మరో వైఎస్సార్సీపీ నాయకుడు ఫోన్ తీసుకొచ్చి ఇచ్చినా అక్కడున్న పోలీసులు పట్టించుకోకపోవడానికి కారణాలేంటి? ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారో ఆరా తీశారు.మాజీ ఎంపీని నల్లపాడు స్టేషన్ నుంచి జీజీహెచ్‌కు వైద్య పరీక్షలకు తీసుకెళ్లి అక్కడి నుంచి ఎస్పీ కార్యాలయానికి, తర్వాత కోర్టుకు తరలించే వరకు బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ, ఎస్సై, ఇతర సిబ్బందిని డీఎస్పీ భానోదయ విచారించారు. ఈ నివేదిక ఆధారంగా 11 మంది పోలీస్ సిబ్బందిపై గుంటూరు రేంజ్ ఐజీ వేటేశారు. గోరంట్ల మాధవ్ అరెస్ట్‌లో నిర్లక్ష్యంగా ఉన్న 11 మంది పోలీస్ అధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో ఒక సీఐ, ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు ఏఎస్ఐలు ఉన్నారు. అదే విధంగా మరో హెడ్ కానిస్టేబుల్‌తో పాటు ఐదుగురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# గుడికి వెళ్లి వస్తూ..

# అనంత లోకాలకు...

- ❖ జాతీయ రహదారి లో ఘోర రోడ్డు ప్రమాదం ❖ ముగ్గురు దుర్మరణం..
- ❖ 11 మందికి తీవ్ర గాయాలు ❖ ఆటోను ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం ❖ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి




మృతులు అలివేలమ్మ, సాకమ్మ, వెంకట లక్ష్మమ్మ


సహాయక చర్యలు దృశ్యం


గాయపడిన వారిని పరామర్శిస్తున్న మున్సిపల్ ఛైర్మన్

**హిందూపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొడికొండ శిర జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మందిలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం చెందగా 11 మంది తీవ్రంగా గాయపడ్డారు. గుడికి వెళ్లి వస్తున్న పెను ప్రమాదానికి గురైన భక్తులు వివరాలు ఇలా ఉన్నాయి. పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం దొడగట్ట గ్రామానికి చెందిన 14 మంది అపే ఆటోలో హిందూపురం మండలం కొటిపి గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయానికి శనివారం వచ్చి పూజలు, భజనలు నిర్వహించారు. చైత్ర పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకునేందుకు వీరంతా ఇక్కడికి వచ్చారు. ఆలయంలోనే రాత్రి నిద్ర చేసి తెల్లవారుజామున దొడగట్ట గ్రామానికి తిరుగు ప్రయాణమయ్యారు. తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో పరిగి మండలం ధనాపురం గ్రామం పరిసరాల్లోకి రాగానే ఆటోను గుర్తుతెలియని వాహనం వేగంగా ఢీకొని వెళ్లిపోయింది. అత్యంత వేగంగా వచ్చి వాహనం ఢీకొన్నందున ఆటో నుజ్జునుజు అయి పక్కనే కంపచెట్లలో పడిపోగా అందులో ఉన్న 14 మంది చెల్లా చదురుగా పడిపోయారు. అలివేలమ్మ(40), సాకమ్మ(70), వెంకట లక్ష్మమ్మ(60)లు ఘటనాస్థలిలోనే దుర్మరణం చెందారు. గాయపడిన 11 మందిలో ఏడుగురు పరిస్థితి విషమంగా ఉండగా నలుగురు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రుల వివరాలు.. అంజన్‌రెడ్డి(53), ప్రమీల (43), పాపమ్మ(65), విజయ్(18), బాబు(34), అభినవ్ (14), అనిల్ కుమార్(12), అంజనమ్మ(60), రూప(19), యశ్వంత్ రెడ్డి(20), సుజాత(45) ఉన్నారు. దుర్ఘటన సమాచారం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు హుటా హుటిన అక్కడికి చేరుకుని క్షతగాత్రులను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సహాయక చర్యల్లో పోలీసులు పాల్గొన్నారు. పరిగి ఎస్ఐ రంగడు మాట్లాడుతూ హిట్ అండ్ రన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టామని వివరించారు. హిందూపురం మున్సిపల్ ఛైర్మన్ డిఇ రమేష్ కుమార్ పలువురు నాయకులు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలను అందించాలని డాక్టర్లకు సూచించారు. అదేవిధంగా ఎంపీ పార్థసారథి, ఆర్.డి.ఓ. ఆనంద్ క్షతగాత్రులను పరామర్శించారు. ఘోర రోడ్డు ప్రమాదం ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

## బొంబాయిలో కష్టజీవితం..
## విజయవాడలో కూతురి విజయకేతనం!
## భూమన కరుణాకరెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
## అంగరంగ వైభవంగా సంగమేశ్వర స్వామి పారవేట ఉత్సవం
## వేలాది మంది జన సమూహం మధ్య శ్రీ చిక్కనేశ్వరస్వామి రథోత్సవం
## అనంతపురం జిల్లా దళితులపై సర్వధర్మ ఆశ్రమంలో దౌర్జన్యకాండ

4 >>

## బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ లో ఘనవిజయం సాధించిన
## ఉమ్మడి అనంతపురం జిల్లా పాత్రికేయుల జట్టు...!

2 >>

# దేవుడితో కూడా మీ రాజకీయాలు చేస్తారా

- గోవుల మృతిపై కరుణాకర్ రెడ్డి చెప్పేవన్నీ అబద్ధాలే - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం


లబ్దిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**రామగిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

వైసీపీ నాయకులుకుల, మత, శవ రాజకీయాలే కాకుండా దేవుడితో కూడా రాజకీయాలు చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కనగానపల్లి, రామగిరి, చెన్నేకొత్తపల్లి మండలాలకు చెందిన 12మంది లబ్ధిదారులకు రూ.4.63 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల కోసం అనునిత్యం కృషి చేస్తుంటే.. వైసీపీ నాయకులు తమ స్వార్థం కోసం అన్నింటా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీటీడీ ఎస్వీ గోశాలలో వందకు పైగా గోవులు మృతి చెందాయని టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన చెప్పేవన్నీ పచ్చి అబద్దాలని అసలు ఆయనకు ఈసమాచారం ఎవరిచ్చారో చెప్పాలన్నారు. మొదటి నుంచి టీటీడీ విషయంలో వైసీపీ రాజకీయాలు చేయడం అక్కడ ప్రతిష్ట దెబ్బతినేలా వ్యవహరిస్తోందన్నారు. మొన్నటికి మొన్న లడ్డూ కల్తీ గురించి వైసీపీ నాయకులు ఆడిన డ్రామాలు అందరికీ తెలిశాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో సౌకర్యాలు, లడ్డూ, దర్శనాలు వంటి వాటిపై భక్తులు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎక్కడ ముఖ్యమంత్రికి మంచి పేరు వస్తుందోనన్న భయంతో ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. మాలాంటి కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. గోశాలలో వంద ఆవులు చనిపోలేదని నిరూపించేందుకు అక్కడ టీటీడీ సిద్ధంగా ఉందని.. మరి కరుణాకర్ రెడ్డి దీనికి ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా చేసిన తప్పులు ఒప్పుకుని ఆ వెంకటేశ్వరస్వామి శరణు కోరాలని.. లేకపోతే ఆ దేవుడే మీకు తగిన శిక్ష వేస్తాడని పరిటాల సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల లబ్ధిదారులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు బేఖాతర్...!

- ఏపీవో మూడేళ్ల ఫారిన్ సర్వీస్ నాలుగు నెలల క్రితమే పూర్తి
- ఏపీసీగా డీఈవో ఉన్నప్పుడే రీఫ్యాట్రేషన్ ఫైల్‌ను డీఈవో ఆఫీసుకు పంపిన వైనం
- తనకు రెండేళ్లు మాత్రమే ఫారిన్ సర్వీసు పూర్తి అయిందని ఉన్నతాధికారులను పక్కదాని పట్టించిన ఏపీవో
- పోస్టింగ్ ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా విద్యాశాఖ




**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మూడేళ్ల ఫారిన్ సర్వీస్ పూర్తి చేసుకున్న సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్స్‌ను మాతృశాఖకు రిఫ్యాట్రేషన్ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ మూడేళ్ల ఫారిన్ సర్వీస్ పూర్తి చేసుకున్న ఏపీవో విషయంలో కమిషనర్ ఆదేశాలను అమలు చేయకుండా జిల్లా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో ఏపీవోగా పనిచేస్తున్న నారాయణస్వామి మూడేళ్ల ఫారిన్ సర్వీస్ దాదాపు నాలుగు నెలల క్రితమే పూర్తి అయింది. అప్పుడు ఏపీసీగా డీఈవో ఎం.ప్రసాద్ బాబు ఉన్నప్పుడు అతన్ని మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేస్తూ జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి ఫైల్‌ను పంపించారు. అయితే ఇంత వరకు అతనికి పాఠశాలలో పోస్టింగ్ ఇవ్వకుండా విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మూడేళ్ల తర్వాత ఫారిన్ సర్వీస్ కొనసాగేందుకు కమిషనర్ లేదా ఎస్పీడీ ఉత్తర్వులు జారీ చేయాల్సివుంది. అయితే అలాంటి ఉత్తర్వులు లేకపోయినప్పటికీ అతను దర్జాగా సమగ్రశిక్షలోనే కొనసాగుతుండటం గమనార్హం.

**ఉన్నతాధికారులను పక్కదారి పట్టిస్తున్న ఏపీవో**

మూడేళ్ల ఫారిన్ సర్వీస్ పూర్తి అయిన తర్వాత మాతృశాఖకు రిప్యాట్రేషన్ చేయాలని కమిషనర్ ఉత్తర్వులు ఉన్నాయి. ఆ ఉత్తర్వులు ఆధారంగానే సమగ్రశిక్షలో ఏపీవో పోస్టు మినహా మిగిలిన రెండు సెక్టోరియల్, పలు అసిస్టెంట్ సెక్టోరియల్స్‌ను గత జూలై ఆఖర్‌లో రిప్యా ట్రేషన్ చేసి ఆ పోస్టులకు గత ఆగస్టు మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చారు. అప్పుడు ఆ ఏపీవో మూడేళ్ల ఫారిన్ సర్వీస్‌కు నాలుగు నెలలు తక్కువ ఉందనే కారణంతో అతన్ని రిప్యాట్రేషన్ చేయ్యలేదని అప్పటి అధికారులు చెప్పడం జరిగింది. అయితే అతని మూడేళ్ల ఫారిన్ సర్వీస్ నవంబర్ నాటికే పూర్తి అయింది. ఇప్పటి వరకు ఎలాంటి కొనసాగింపు ఉత్తర్వులు లేకపోయినప్పటికీ గత నాలుగు నెలలుగా సమగ్రశిక్ష ఏపీవోగా కొనసాగుతున్నారు. అతనికి నాలుగు నెలల క్రితమే మూడేళ్ల ఫారిన్ సర్వీస్ పూర్తి అయ్యిందని జిల్లా విద్యాశాఖకు రిఫ్యాట్రేషన్ చేస్తూ సమగ్రశిక్ష నుండి ఫైల్ పంపించారు. అయితే అతను అక్కడే కొనసాగేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇటీవల అతను తనకు రెండేళ్లు మాత్రమే ఫారీస్ సర్వీసు పూర్తి అయిందని, తనకు మరో ఎడాది సర్వీసు పొడగించాలని ఏపీసీకి లెటర్ పెట్టుకోవడం జరిగింది. ఆ లెటర్‌ను కూడా ఏపీసీ ద్వారా జిల్లా విద్యాశాఖకు పంపించడం జరిగింది. ఆ రెండు ఫైల్స్‌ను చూసి విద్యాశాఖ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీనిని బట్టిచూస్తే అతను తన స్వార్థం కోసం ఉన్నతాధికారులను కూడా పక్కదారి పట్టిస్తున్నారన్నది స్పష్టంగా అర్థం అవుతోంది. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడి తన స్వార్థం కోసం ఉన్నతాధికారులను పక్కదారి పట్టిస్తున్న ఏపీవోపై చర్యలు తీసుకోవాలని, అలాగే అతనికి వెంటనే పాఠశాలలో పోస్టింగ్ ఇవ్వాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

**రిఫ్యాట్రేషన్ ఫైల్ వచ్చింది : డీఈవో ఎం.ప్రసాద్ బాబు**

సమగ్రశిక్ష ఏపీవో నారాయణస్వామి మూడేళ్ల ఫారిన్ సర్వీస్ పూర్తి అయిందని తాను ఏపీసీగా ఉన్నప్పుడే జిల్లా విద్యాశాఖకు ఫైల్ పంపించండి జరిగింది. అతను గణితం స్కూల్ అసిస్టెంట్ అయినందుకు ఆ పోస్టుకు సంబంధించిన ఖాళీలను డీవైఈవో ద్వారా తెప్పించుకుని వెంటనే పాఠశాలలో పోస్టింగ్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాం.

02ATP13_02ATP13.qxd 13-04-2025 PM 11:08 Page 1



## ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 99 శాతం ఉత్తీర్ణత





దివాకర్‌ను అభినందిస్తున్న తల్లిదండ్రులు, కస్తూరిబా పాఠశాల విద్యార్థి శిరీష,ఆశ

**లేపాక్షి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల జూనియర్ కళాశాలలో 125 మంది ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాయగా వీరిలో 124 మంది ఉత్తీర్ణత సాధించి 99 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుందర్రాజు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్‌లో దివాకర్ అనే విద్యార్థి ఎంపిసి గ్రూప్‌లో 984/1000 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచారన్నారు. ఆ విద్యార్థిని మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. అదే విధంగా 130 మంది విద్యార్థులు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరుకాగా వీరిలో 108 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు.

**కస్తూరిబా విద్యాలయంలో :**

కస్తూరిబా విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 37 మంది విద్యార్థులకు గాను 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ నీలిమ తెలిపారు. ఇందులో గీతాంజలి 396/440 మార్కులు, తస్లీమ్ 390/440 మార్కులు, దివ్యశ్రీ 370/440 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపిసి గ్రూపులో 24 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఇందులో శిరీష 900/1000 మార్కులు, ఆశ 898/1000 మార్కులు, గౌతమి 895/1000 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

## పల్లెటూరి పిల్లలు ఫలితాల్లో పట్టు పట్టారు







అధిక మార్కులు సాధించిన విద్యార్థులు వీరే

**అగళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

ఇంటర్ ఫలితాల్లో పల్లె విద్యార్థులు, విద్యార్థినీలు ఇంటర్ ఫలితాల్లో పట్టు పట్టారు. మండల పరిధిలోని కసాపురం గ్రామానికి చెందిన రాజన్న-నాగరత్న దంపతుల కుమార్తె మేఘన, హిందూపురం విద్యానిధి జూనియర్ కళాశాలలో ఎంపిసి చదివి విడుదలచేసిన ఫలితాల్లో 1000 మార్కులకుగాను 983 మార్కులు సాధించి అందరి మన్ననలు పొందింది. ఈ విద్యార్థిని మంచి మార్కులు సాధించడం పట్ల కళాశాల అధ్యాపకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా విద్యానికేతన్ కళాశాలలో చదువుతున్న అగళి మండానికి చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఓటర్ షన్ముక కుమార్తె మమత జూనియర్ బైపిసిలో 433 మార్కులతో కాలేజీలో టాపర్గఆ నిలిచింది. అదే విధంగా అగళి మండల సూర్య పత్రిక విలేకరి బో జరాజు కుమార్తె ఉషా బైపిసిలో 500లకుగాను 438 మార్కులు పొంది ద్వితీయ స్థానంలో నిలిచింది. నందరాజనపల్లి గ్రామానికి చెందిన మహిళా సంఘాల యానిమేటర్ రామన్న కుమార్తె తేజశ్విని సీనియర్ ఎంపిసిలో 973/1000లతో ద్వితీయ శ్రేణి సాధించింది. కోడిపల్లి గ్రామానికి చెందిన సిసి కదిరప్ప కూతురు నేత్రావతి సీనియర్ ఎంపిసిలో 958/1000 మార్కులు పొంది కాలేజీలో నాల్గవ స్థానంలో నిలిచింది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కాలేజీలో మంచి ప్రతిభ కనబర్చి టాపర్లుగా నిలిచి మంచి మార్కులు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ఆంజినేయస్వామి ఉత్సవ వేడుకలు




ఆంజినేయస్వామిని అలంకరించిన దృశ్యం, భక్తులకు అన్నప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

**అగళి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కోడిపల్లి గ్రామంలో వెలిసిన పురాతన ఆంజినేయస్వామి ఉత్సవ వేడుకలను గత మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. వేకువ జామునుంచే స్వామికి పాలాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. హోమాది కార్యక్రమాలు సైతం ఘనంగా నిర్వహించారు. స్వామి మూల విరాట్‌ను రంగురంగు పూలతో పెద్ద హారాలతో పూలతో ముంచెత్తారు. మహిళా భక్తులు ఆంజినేయస్వామికి హారతులను పట్టారు. ఉత్సవ విగ్రహాలను వివిధ ఆభరణాలతో అలంకరించి పల్లకిలో ఊరేగించారు. స్వామిని తమలపాకులతో రంగురంగు పూలతో చూడముచ్చటగా అలంకరించారు. దేవాలయ ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. పురాతన ఆంజినేయస్వామికి కర్ణాటక ప్రాంతంలో సైతం భక్తులు అధికంగా ఉండటంతో వేడుకలకు పెద్ద ఎత్తున విచ్చేశారు. మహామంగళహారతి అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

సింగిరెడ్డి పల్లి ప్రజల

## నీటి సమస్య కు శాశ్వత పరిష్కారం

**- మంత్రి ఎస్ సవిత ఆదేశాలతో త్రాగునీటి సమస్య పరిష్కారానికి చెక్**



టిడిపి నేతలను సన్మానించిన గ్రామస్తులు.

**గోరంట్ల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత ఆదేశాల మేరకు గోరంట్ల మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక దృష్టి చేపట్టారు, గోరంట్ల పంచాయితీ పరిధిలోని సింగిరెడ్డిపల్లిలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు నూతన బోరు వేయించారు,బోరులో నీరు 3 ఇంచీలు సమృద్ధిగా పడ్డాయి, దీంతో సింగిరెడ్డిపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, ఈ నూతన బోరును మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ చౌదరి నిమ్మల శ్రీధర్,మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,మహేంద్ర, వెంకటేష్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో నీరు పుష్కలంగా పడడంతో టీడీపీ నాయకులు, ప్రజలు సవితమ్మకి కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ జయంతిలో టిడిపి నేతలు పాల్గొనాలి

**రామగిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు నేడు 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రామగిరి పార్టీ ఆఫీస్‌లో ఉదయం 10 గంటలకు అంబేద్కర్‌కు నివాళులు అర్పించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కనుక మండల నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూనిటీ ఇన్చార్జులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు. అలాగే సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయా పంచాయతీలోని ముఖ్యనాయకులు వచ్చి సభ్యత్వ కార్డులు తీసుకుపోవలసినదిగా కోరారు.

## మృతి చెందిన కుటుంబాలను, ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన పెనుకొండ ఆర్డిఓ



చనిపోయిన కుటుంబాలను పరామర్శిస్తున్న ఆర్డిఓ ఆనంద్ కుమార్

**రొద్దం ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

దొడగట్ట గ్రామానికి చెందిన కొంతమంది కోటిపి చౌడమ్మ దేవాలయానికి వెళ్లి అక్కడ మొక్కుబడిగా నిద్ర చేసి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఆటోని ఢీ కొట్టిన విషయం విచిత్రమే ఈ సంఘటనలో అక్కడికక్కడే ముగ్గురు మృతిచెందగా మిగతా వారు తీవ్ర గాయపడి హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ మండల తెదేపా నాయకులు వైసిపి నాయకులు వెళ్లి మృతి చెందిన కుటుంబాలను పరామర్శించారు ఈ సంఘటన తెలిసిన తర్వాత గ్రామంలో విషాద ఛాయాలనుకున్నాయి ఇలా జరగడం బాధాకరం కన్నీరు మున్నీరయ్యారు. ప్రభుత్వం మృతి చెందిన కుటుంబాలకు గాయపడిన వారికి ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని అన్నారు.

## వైభవంగా మహావీర జయంతి వేడుకలు




పల్లకిలో ఊరేగింపు దృశ్యం, ప్రత్యేక అలంకరణలో స్వామివారు

**అమరాపురం ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో భగవాన్ 1008 శ్రీ మహావీర జయంతి వేడుకలను ఆదివారం జైన దేవాలయం నందు ఆదినాధ జైన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరమ పూజ్య ముదబినవ లక్ష్మి సేన బట్టువారక పట్టాచార్యవర్య స్వామీజీ ఆశీస్సులతో తెల్లవారుజామున పంచకళసస్థాపన అనంతరం మహిళల పూర్ణకుంభ కలశాలతో అమరాపురం ప్రధాన వీధుల గుండా ముత్యాల పల్లకి నందు శ్రీ మహావీర స్వామి ఉత్సవమూర్తిని మేళ తాళాలతో భక్తి భావంతో ఊరేగింపును నిర్వహించారు. అదేవిధంగా జైన సమాజ ప్రముఖులు పద్మరాజు జైన్, ప్రశాంత్ కుమార్ జైన్ తదితరుల సమక్షంలో మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి స్వామి వారి ఊరేగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి పంచామృత అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. భగవాన్ మహావీర స్వామి యొక్క ఆశయాలు మరియు జైనసమాజం అభివృద్ధి ఇతర విషయాల పట్ల శ్రీమతి పద్మిని పద్మ రాజ్ తన ప్రసంగంలో వివరించారు. అదేవిధంగా మహావీర యువ కమిటీని ఏర్పాటు చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జైన సమాజం ముఖ్యులు పి.పద్మరాజు,జి.పి. జినరాజు, ప్రశాంత్ కుమార్ జైన్, చంద్రకీర్తి,వసంతరాజు,నేనిచంద్ర, ధర్మభూషణ్, దీక్షిత్ ,మదన్ కుమార్ ,సన్మతి కుమార్ మరియు ఆదినాథ జైన సమాజం అధ్యక్షులు పాదాధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ మార్కులు సాధించిన పేదింటి అమ్మాయి



దీపిక

**బెలుగుప్ప, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో ఆవులన్న గ్రామానికి చెందిన దీపిక విజయవాడ పట్టణంలో చైతన్య కాలేజీలో చదువుతున్న ఇంటర్మిడియెట్ ఫలితాల్లో 950/1000 సాధించిందని వారి తల్లిదండ్రులు తెలియజేశారు. అందులో భాగంగా పేదింటి విద్యార్థిని ఉన్నత చదువులు చదవడానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని వారు వేడుకున్నారు. అనంతరం తల్లిదండ్రులు కూలీ నాలీ చేసి ఆర్దిటి సహకారంతో ఇంటర్మిడియెట్ వరకు భాగా చదివిందన్నారు. ఎంసెట్ కోచింగ్ తీసుకోవడానికి ఆర్థిక స్తోమత లేక ఇంటి దగ్గరే ఉండిపోయినట్లు తెలిపారు. అందుకోసం ఆర్థిక సాయం చేసే వారు చేయూతనివ్వాలని కోరుతున్నారు.

## వ్యక్తి కనబడుట లేదు



ప్రభాకర్ (ఫైల్‌ఫోటో)

**బెలుగుప్ప, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండల పరిధిలో దుద్దేగుంట గ్రామానికి చెందిన లేట్ వెంకటేషులు కొడుకు ప్రభాకర్(60) కనిపించడం లేదని ప్రభాకర్‌కుమారుడు లోకేష్ ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివ కేసు నమోదు చేసుకుని తెలిపిన వివరాల మేరకు..ప్రభాకర్ ఈ నెల 11న సాయంత్రం నుంచి కనపడుట లేదని అతను తెల్లని చొక్క, పంచి ధరించారని తెలిపారు.

## క్రికెట్ టోర్నీని సద్వినియోగం చేసుకోండి

**అగళి ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బొమ్మనసపల్లి గ్రామంలో ఈనెల 19 20వ తేదీలో నిర్వహించే క్రికెట్ టోర్నీ ని క్రీడా కారులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా క్రికెట్ పోటీలు బొమ్మనసపల్లి గేట్ ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ క్రికెట్ టోర్నీ విజేతలకు మొదటి బహుమతిగా 50వేల రూపాయలను కురువ మంజునాథ్ ఎస్బిఐ మెమొంటోను 50వేలను బహుమతిగా అందించనున్నారు ద్వితీయ బహుమతిగా కురువ హరీష్ బొమ్మనసపల్లి 30 వేల రూపాయలను మెమొంటోను అందజేస్తున్నారు క్రీడాకారుల సౌకర్యాల కోసం షామియా దాతలుగా రఘు కిట్ దాతలు నరసింహ రాజు అన్నదాతలు విజయ్ కుమార్ కన్వీనర్లు తిప్పేష్ ఆరాధ్య ధను తదితరులు సహకరిస్తున్నారు. పూర్తి వివరాల కోసం 9741249043, 9900772478. సంప్రదించండి.

## ఎనిమిదవ రోజు చేరుకున్న శ్రీరామిరెడ్డి కార్మికుల సమ్మె



నిరసన చేస్తున్న శ్రీరామిరెడ్డి కార్మికులు.

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం పట్టణంలో స్థానిక శ్రీరామిరెడ్డి త్రాగునీటి పంప్‌హౌస్ వద్ద సమ్మె సందర్భంగా కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామిరెడ్డి కార్మికులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు, పిఎఫ్ చెల్లించాలని కోరుతూ సమ్మె వారం రోజులుగా నిర్వహిస్తున్న మమ్మల్ని ఎవరు కూడా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మా జీతాలు చెల్లించేంత వరకు సమ్మె కొనసాగిస్తూనే ఉంటామని కార్మికులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ లో ఘనవిజయం సాధించిన

# ఉమ్మడి అనంతపురం జిల్లా పాత్రికేయుల జట్టు...!

**అనంతపురం రూరల్ , ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో రామక్రిష్ణ సారాధ్యంలో అనంతపురం జట్టు విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పలగుప్పం మండలం సూరసేన యానాం గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహించిన "డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్" విజేతలకు ఆదివారం ఉదయం బహుమతి ప్రదానం నిర్వహించారు. టోర్నమెంట్ లో 13 జిల్లాల జట్లు పోటీలో పాల్గొన్నాయి. శనివారం జరిగిన లీగ్ మ్యాచ్లో వైజాగ్ జట్టుతో 10-20తో ,క్వార్టర్ ఫైనల్ లో నెల్లూరు తో 7-20 తో విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచలో పశ్చిమగోదావరితో అనంతపురం తలపడగా 5-20తో అనంతపురం జట్టు ఘన విజయం సాధించింది. ఈ బీచ్ వాలీబాల్ క్రీడలో పాత్రికేయులు కేసాని రామకృష్ణ, నరసింహులు, శిరిగినేని కేశవ, మురళి, రాము, సాయి తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం పెద్దపీట**

అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు జర్నలిస్టుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. ఫైనల్ మ్యాచ్లో గెలిచిన విజేతలకు బహుమతులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పని చేసే జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్స్, హెల్త్ కార్డ్స్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని చెప్పారు. విజేతగా నిలిచిన అనంతపురం, రన్నర్ తూర్పుగోదావరి, 3వ స్థానం లో నిలిచిన నెల్లూరు జిల్లా జట్లకు ఎమ్మెల్యే ఆనందరావు షీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తిపరంగా నిత్యం వత్తిడిలో జీవించే జర్నలిస్టుల కోసం ఇలా ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఎస్. యానాం



బహుమతిని అందుకుంటున్న ఉమ్మడి అనంతపురం జట్టు

బీచ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్ లో ఇక్కడ జాతీయ, అంతర్జాతీయ బీచ్ వాలీ బాల్ పోటీలతో పాటు క్రికెట్ టోర్నమెంట్లు కూడా నిర్వహించేలా స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ భవిష్యత్ లో నిర్వహించే కార్యక్రమాలకు కూడా తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే ఆనందరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్, ప్రచార కార్యదర్శి తలారి నాగలింగ స్వామి, జల పంపిణీ కమిటీ చైర్మన్ దంగేటి చిట్టిబాబు, జనసేన నాయకులు పలచోళ్ళపద్మనాభం, తెలుగురాష్ట్రం ఎడిటర్ అయితాబత్తుల రాజశేఖర్, కోనసీమ వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మూర్తి, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, పిఈటీలు ఫణి శివకుమార్, సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు. మహిళా జర్నలిస్టులు స్వప్న, దేవి యాంకరింగ్ ఆకట్టుకుంది.

## రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్



దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం చ్నిన్నపల్లి గ్రామ పంచాయతీ పరిటాల రవీంద్ర నగర్ మటన్ మార్కెట్ లో నిర్మిస్తున్నరేణుకాయల్లమ్మదేవలయానికి చిన్నంపల్లి గ్రామ సర్పంచ్ ఎం. శివశంకర్ రూ.15 వేలు విరాళం అందజేశారు.

## సభ్యత్వం కట్టిన ప్రతి కార్యకర్తకు కార్డులు పంపిణీ చేస్తాం

పసల ఆది నారాయణ.

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



సభ్యత్వ కార్డులు పంపిణీకి సిద్ధం చేస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీలో సభ్యత్వం చేసుకున్న ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్తకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేస్తామని టిడిపి నాయకుడు పసల ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచనపల్లి పంచాయతీలో గల సభ్యత్వం చేసుకున్న ప్రతి టిడిపి కార్యకర్తకు నాయకుడికి సభ్యత్వ కార్డ అందజేయాలనీ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు రాచానపల్లి లోని టిడిపి నాయకులకు కార్యకర్తలకు సభ్యత్వ కార్డ లను పంపిణీ చేస్తామన్నారు.

## మూడు దశాబ్దాల కలయిక అపూర్వం

**కళ్యాణదుర్గం ఎస్‌విజిఎం డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం**



కలయికతో అందరూ కలిసిన పూర్వ విద్యార్థులు

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

50ఏళ్ల వయస్సులో 30ఏళ్ల కిందటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుని చదువుకున్న కళాశాలలో ఆదివారం ఒకచోట చేరిన పూర్వ విద్యార్తుల సమ్మేళనం కార్యక్రమం ఆసాంతం ఆకట్టుకుంది. కళ్యాణదుర్గం ఎస్‌విజిఎం డిగ్రీ కళాశాలలో 1993-96మధ్య బిఏ, బికాం చదివిన నాటి విద్యార్థులు ఆత్మీయ కలయిక పేరుతో ఒకచోట చేరి జ్ఞాపకాలను పంచుకున్నారు. నాటి గురువులను రప్పించి వారికి సన్మానం చేసి ఆశీస్సులు తీసుకునాననరు. సెల్‌ఫోన్ లేని యుగంలో పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి ఉన్నత చదువుల కోసం పట్టణానికి వచ్చి కృషి, పట్టుదలతో ఎదిగిన తామంతా దేవుడు ఆశీస్సులు, గురువుల దీవెనలతో ఓ స్థాయిలో స్థిరపడ్డామని గుర్తు చేసుకున్నారు. బావితరాలకు, కుటుంబ సభ్యులకు సలహాలు, సూచనలు ఇచ్చే స్థాయికి చేరిన ఐదు పందుల వయస్సు వారంతా కేరింతలు కొట్టగం ఆత్మీయ కలయికలో కొసమెరుపు ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటూ పిల్లలు, కుటుంబ సభ్యులు ఇరుగుపొరుగు వారితో సఖ్యతగా మెలుగుతూ జీవితం ముందుకు సాగించాలని గురువుల సైతం నాటి శిష్యులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విజిఎం డిగ్రీ కళాశాల తాజా మాజీ ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి, నాటి అధ్యాపకులు సురేష్‌కుమార్, చెంగలయ్య, ఎకనామిక్స్ సురేష్, రాధాకృష్ణ, చంద్రమౌళి, పాల్గొనగా కార్యక్రమ నిర్వాహకులు కంబాల తిమ్మారెడ్డి, పాతిరెడ్డి, కరణం తిప్పేస్వామి, ఆది ఆంధ్రా తిప్పేస్వామి, గోవర్ధన్‌రెడ్డి, తిప్పేస్వామి, రాజేంద్ర, పెన్నప్ప, సత్యనారాయణ, గంగాధర్, రహమత్ బీ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## సిబిఆర్ డ్యామ్ చేపల వ్యవహారంలో కూటమిలో భగ్గుమన్న విభేదాలు

**తాడిమర్రి ఏప్రిల్ 13. (ప్రభాతవార్త)**

కూటమి పార్టీలో కుమ్ములాటలు తారా స్థాయికి చేరాయి. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో చేపల విషయం టిడిపి బిజెపి నాయకుల మధ్య ఆధిపత్య పోరుకు ఆజ్యం పోసినట్లయింది. టిడిపి నాయకుల కనుసన్నల్లో జరుగుతున్న చేపల విక్రయాన్ని అడ్డుకునేందుకు ఆదివారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఆర్వేటి ఆనంద్ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ వద్దకు వెళ్లారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు పెద్ద సంఖ్యలో డ్యాం వద్దకు చేరుకుని ఆర్వేటి ఆనంద్ పై మూకుమ్మడిగా దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టారు. వారి వద్ద నుంచి ఎలాగోలా తప్పించుకుని తాడిమర్రి పోలీస్ స్టేషన్ కు చేరుకొని దాడి చేసిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వధూవరులను దీవించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు



నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను దీవించారు. ఆదివారం కర్ణాటకలోని చెళ్ళికెర పట్టణంలో వాల్మీకి కళ్యాణమండపంలో నిర్వహించిన వివాహ వేడుకలకు ఆయన ఆ సేవా సమితి ఉప కార్యదర్శి నాగలాపురం నారాయణస్వామి, న్యాయ సలహాదారులు న్యాయవాధి రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. అజయ్‌టైలర్ రఘునాథ్, సరోజమన దంపతుల ఆహ్వానం మేరకు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులు లక్ష్మి, ఎన్.అభిషేక్‌లను దీవించి వివాహ శుభాకాంక్షలు చెప్పారు. ఆయన ముందుగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి మూడుముళ్లతో ఒక్కటైన మీ వివాహ బంధం రాబోవు తరాలకు ఆదర్శం కావాలని ఆయన వధూవరులకు తెలిపారు. మీ ఈ నూతన జీవన ప్రయాణంలో ఎలాంటి మనస్పర్థలు లేకుండా మీ వివాహ బంధం సౌఖ్యంగా ఉండాలని సుఖంగా జీవించాలని ఆయన వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. ఈ వివాహ వేడుకలోన్ల ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, కొడగల్ రుద్ర, బోయ హనుమంతరాయుడు, సభ్యులు ఆర్మీ విశాంత్రి వాల్మీకి జోగప్ప, పూజారి తిప్పయ్య, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, మాజీ కౌన్సిలర్ పైతోట సిద్దప్ప, మేస్త్రి మారెన్న, సోమనాథ, రవి, సిద్దలింగ, రుద్ర, నాగేంద్ర, మిత్రులు న్యాయవాధులు లోకానంద, సూర్యజాన్సన్, రఘునాయక్, మిత్రుడు కంసాలి విజి తదితరులు పాల్గొన్నారు.

## కబరస్థాన్ సేవ, అభివృద్ధి కమిటి ఎన్నిక ఏకగ్రీవం



ఎన్నికైన సభ్యులు

**కణేకల్లు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

కణేకల్లు కబరస్థాన్ సేవ, అభివృద్ధి కమిటి ఏకగ్రీవ ఎన్నిక ఆదివారం స్థానిక ఈద్గా మైదానంలో జరిగింది. కమిటి అధ్యక్షుత వహించిన నురాని మస్జిద్ ముతవల్లి అఫ్ఘన్ హుస్సేన్ సాబ్, ముస్లిం సోదరుల నేతృత్వంలో ఆ కమిటి ఏకగ్రీవంగా ఎన్నిక నిర్వహించారు. కమిటి అధ్యక్షులు హనుమాపురం ఎస్.బషీర్ అహమ్మద్, ఉప అధ్యక్షులు ఉరవకొండ మొబైల్ బాషా, కార్యదర్శి జక్రియా, ఉప కార్యదర్శులు సిపిఐ గౌస్‌పీర్, కళ్యాణదుర్గం షాకిర్, కోశాధికారి పెద్దదేవర నబీసాబ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు అన్వర్ బాషా, ఓ.జమిల్ అహమ్మద్, ఎన్.మహబూబ్ పీరాలతో పాటు మరో 24 మంది సభ్యులు ఎంపికతో నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఈ కమిటి గౌరవ సలహాదారులు షేక్ మహమ్మద్ గౌస్(మాజీ సర్పంచ్ ఫక్రుద్దీన్‌సాబ్ కుమారుడు) అఫ్గాన్ హాజీ మహబూబ్ సాబ్, పెద్ద దేవర అబ్దుల్ హమీద్‌సాబ్, అఫ్గాన్ చిన్న ఫక్రుద్దీన్, ఎంసి వన్నూర్‌సాబ్, అఫ్గాన్ హుస్సేన్ సాబ్‌లను కూడా కమిటి ఎంపిక చేసింది. ఇక నుంచి కబరస్థాన్ పై నూతన కమిటి పూర్తి పర్యవేక్షణ, బాధ్యతలు ఊర్లో ముస్లింల సలహామేరకు పని చేయడం జరుగుతుందని కమిటి బహిర్గతం చేసింది.

## నష్టపోయిన రైతులను ఆదుకోండి



రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెట్టు

**కణేకల్లు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

గత రెండు రోజుల క్రితం గాలివాన బీభత్సవానికి ఆదివారం బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో దెబ్బతిన్న ఉద్యాన, వరి పంట, పత్తి, మొక్కజొన్న రైతులతో ముఖాముఖీ పంటలను పరీక్షించి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని వైయస్‌ఆర్సిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి డిమాండ్ చేశారు. నష్టశాతాన్ని సంబంధిత అధికారులు అంచనా వేసి పరిహారం కోసం తక్షణం నివేదికలు పంపాలనారు. ఈ అకాల వర్షానికి రాయదుర్గం నియోజకవర్గంలోని ఎక్కువ నష్టం చేకూరిందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టి నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిహారం అందించకపోతే రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి, మాజీ కన్వీనర్ చిక్కన్న, నాయకులు ఆలేరి రాజుగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రచ్చు మర్రి నాగరాజు, రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు మారంపల్లి మారెన్న, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ ఎంద్రకాయల వనరప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి
## - నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, నెహ్రూ యువ కేంద్ర అనంతపురం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయం తిని పురస్కరించుకుని యువతకు వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం ఇం చార్జీ గోవర్ధన్ శ్రీనివాసులు, జాతీయ యువజన అవార్డు గ్రహీతలు బిసాతి భరత్, జి.శివకుమార్, సెంట్రల్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ డా.ఓ.ప్రణతి, రాష్ట్ర పతి అవార్డు గ్రహీతలు బిసాతి జీవన్ కుమార్, జయమారుతి, యువ నాయ కులు రాజశేఖర్ గౌడ్, పాల్గొని అంబేద్కర్ యొక్క చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగ ంగా యువ తను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాల ను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. అంబేద్కర్ ప్రపంచంలో ఉన్న అన్ని రాజ్యాంగాలను క్షుణ్ణంగా పరిశీలించి భారత రాజ్యాంగాన్ని రూపొందించా రన్నారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు, అంబేద్కర్ రాసిన రాజ్యా ంగం ద్వారా ఈ రోజు ప్రతి ఒక్కరికీ రాజ్యాంగా ప్రతిఫలాలు పొందుతు న్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను చదివి వినిపి ంచారు. అలాగే ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగానికి నిబద్ధత తో కలిగి ఉంటామని ప్రతిజ్ఞ తీసుకున్నారు. అలాగే ఈ సం వత్సరం తెలంగాణ రాష్ట్ర నుంచి జాతీయ యువజన అవా ర్డు అందుకున్న జి.శివకు మార్ ను అతిథులు ఘనంగా సత్కరిం చారు. ఈ కార్యక్రమ ములో భాగంగా క్విజ్ మరియు వక్తృత్వ పోటీలలో గెలుపొందిన యువతకి బహు మతులు ప్రదానం చేసి, పాల్గొ న్న ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం చే జారి చేసిన ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ కార్యదర్శి పవన్, జాతీయ యువ కార్యకర్తలు, మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.


పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు అందజేసిన దృశ్యం

# ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి
## - కళ్ళ పట్ల నిర్లక్ష్యం వద్దు - రఘువీర్‌రావ్, డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు
## - లయన్స్‌క్లబ్ ఉచిత కంటి మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

పామిడి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

లయన్స్‌క్లబ్ ద్వార ఆరోగ్యం పరంగా అనేక సేవా కార్యక్రమా లను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపి స్తున్నామని తెలియ జేస్తూ ప్రతిఒక్క రూ సేవా దృక్పదాన్ని అలవ ర్చుకుంటూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్ర మాల్లో భాగస్వా ములు కావాలని ఆసంస్థ అధ్యక్షులు రఘువీర్‌రావు పిలుపుని చ్చారు. పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు ఆది వారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బెంగుళూరు శంకరకంటి ఆసు పత్రి, జిల్లా అందత్వ నివారణ స్ధంస్ధ వారు ఉచిత కంటి మెగా వైద్యశి భిరాన్ని నిర్వహించారు.


.వృద్దుడి కళ్ళను పరీక్షిస్తున్న డాక్టర్ షీనా


వైద్యశిబిరానికి హాజరైనా వారికి అన్నదానం చేస్తున్న దృశ్యం.

ఈసందర్భంగా రఘువీర్‌రావ్ మాట్లాడుతూ కళ్ళ పట్ల నిర్లక్ష్యం చేయ కుండా ప్రతిఒక్కరూ పరీక్షలు చేయిం చుకోవాలని సూచిం చారు. వ్యవ స్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లా డుతూ కంటి చూపు బాగుండటం ద్వారనే ఎవరి పనులు వారే చేసుకోగ లరని తెలిపారు. బెంగు ళూరు శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యని పుణురాలు డాక్టర్ షీనా మాట్లా డుతూ సృష్టిలో అనేక అద్భుతాలు ఉన్నాయని వాటన్నిం టినీ చూసి తరలిం చటంలో కళ్ళు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలియజేశారు. బ్యాక్టీరి య, వైరస్, ఫంగస్, సూక్ష్మక్రి ముల నుండి కళ్ళను రక్షిం చుకోవాల్సిన అవసరం ఎంతైనావుం దన్నారు. అనంతరం డాక్టర్ షీనా కంటి చూపు మందగించిన 190 మందిని పరీక్షించి 106 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షిలను చేయిం చుకోవ టానికి వచ్చిన ప్రజలతో శ్రీ వాసవి కళ్యాణ మండ పం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రఘువీ ర్‌రావు కంటి పరీక్షల ను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా చైర్‌ప ర్సన్స్ డాక్టర్ మురళీకృ ష్ణ, డాక్టర్ శాంతిప్రియ, పామిడి ఉపాధ్యక్షులు పత్రా శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ రోషన్ జమీర్, డైరెక్టర్లు సురేష్, షేక్షావలి, గంగశేఖర్, బెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి ఆర్గనై జర్ శివ. లక్ష్మి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణదేవరాయ కీర్తిని ప్రభుత్వాలు మర్చిపోవడం బాధాకరం
## శ్రీకృష్ణదేవరాయ జయంతి వర్ధంతి పట్టాభిషేక మహోత్సవాలను అధికారికంగా నిర్వహించాలి - రాయలసీమ బలిజ మహా సంఘం

అనంతపురం వైద్యం ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఆంధ్రభోజుడు శ్రీ కృష్ణదేవరాయల కీర్తి ప్రస్తుత ప్రభుత్వాలు మర్చిపోవడం బాధాకరమని రాయలసీమ బలిజ మహా సంఘం నాయకులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఆదివారం అనంతపురం నగరంలోని శ్రీనివాస్ నగర్ లో ఉన్న బాలాజీ ప్రార్థన మందిరంలో రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షుడు తొండపాటి శంకరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో నాయకు లు మాట్లాడుతూ ప్రభుత్వం పలువురు ప్రము ఖుల జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారకంగా నిర్వహించాలని ఈ నెల 10వ తేదీన ప్రత్యేక ఉత్తర్వులు వెలువరచిన నేపథ్యంలో కృష్ణదేవం యల వంటి మహోన్నత వ్యక్తి ప్రస్తావన లేకపోవడం ఆయన కీర్తిని గుర్తించక పోవడం బాధాకరమని అన్నారు. తెలుగుజాతి అభ్యున్నతి కోసం శ్రీకృష్ణ దేవరాయలు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు అనేక దేవాలయాల ఏర్పాటు పునరుద్ధరణ ప్రజల కోసం చెరువులు తవ్వకం సత్రముల ఏర్పాటు చేశారు. ఇప్పటికీ శ్రీకృష్ణదేవరాయల చేపట్టిన అనేక పనులు అయన కీర్తి కి సజీవ సాక్షాలుగా నిలిచి సేవలందిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా శ్రీకృష్ణదేవరాయల జయంతి వర్ధంతి పట్టాభిషేక మహోత్సవ లను అధికారికంగా గుర్తించి నిర్వ హించాలని విజ్ఞప్తిని చేశారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక శాత ం జనాభా కలిగిన బలిజల ఆరా ధ్యుడు శ్రీకృష్ణదేవ రాయల జయ ంతి వర్ధంతి పట్టా భిషేకాల ను ప్రభు త్వం విస్మరించి వారి ఆగ్ర హానికి గురి కావద్దని హితవు పలికారు ప్రభుత్వ ఏర్పాటులో బలిజల ప్రాధాన్యత ఎంత మేర ఉందో వాస్తవాలు తెలుసుకోవాలని అన్నారు. త్వరలో సీఎం చంద్ర బాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలిసి అధికారికి జాబితాను సవరించి శ్రీకృష్ణదేవరాయ జయంతి వర్ధంతి పట్టాభిషేక మహోత్సవాలను అందులో చేర్చాలని విజ్ఞప్తి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌర వ అధ్యక్షులు పాముదాయి వెంకటేశ్వర్లు ,కోశాధికారి కోనేటి సాయిప్ర సాద్, ప్రధాన కార్యదర్శి పున్నం విజయభాస్కర్ ,గౌరవ సలహాదారు జీవీ రమణ ,కార్యదర్శి జి .శ్రీధర్, కార్యవర్గ సభ్యులు ఎస్ .ప్రభాకర్, జి మధుసూదన్, సంఘం మేనేజర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధ్యక్షులు తొండపాటి శంకరయ్య మరియు కార్యవర్గ సభ్యులు

# నేత్రదానంపై రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

అనంతపురం వైద్యం ఏప్రిల్ 13 ప్రభాతవార్త

నేత్రదానం ఆవశ్యకతపై ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా స్వచ్ఛంద సంస్థల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది . ఆదివారం సుభాష్ రోడ్ లో ఉన్న శ్రీకృష్ణదేవరాయ భవన్‌లో రెడ్ క్రాస్ ఛైర్పర్సన్ కాపు భారతి , వైస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, యాపిల్ ఐ కేర్ డాక్టర్ జగన్మోహన్ అధ్యక్షత జరిగిన సమావేశానికి ప్రముఖ స్వచ్ఛంద సంస్థలకు చెందిన దాదాపు 100 మంది ప్రతి నిధులు సమావేశములో పాల్గొని నేత్రదాన కార్యక్రమాలలో ప్రస్తుత పురోగతి, సవాళ్లు, అపోహలు అనుసరించవలసిన నియమ నిబంధనలు గురి ంచి సమగ్ర సమాచారాన్ని చర్చించారు .ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఛైర్పర్సన్ కాపు భారతి మాట్లాడుతూ ప్రస్తుతం స్థాపించబడిన రెడ్ క్రాస్ కార్నియా సేకరణ కేంద్రం ప్రారంభ సమయములోనే జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ వినోద్ కుమార్ అతి తొందరలో జిల్లాలోనే కార్ని యా ప్రాసెసింగ్ చేయగలిగే కేంద్రముగా అభివృద్ధి చేయటానికి ప్రణాళిక సిద్ధం చేయమని సూచించారని దానికి అనుగుణముగు ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్వచంద సంస్థల సహకారముతో తొందరలోనే ఈ సదుపాయం ప్రారంభించాలని ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. వివిధ స్వ త్యంద సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లాలో కంటి ప్రాసెసింగ్ కేంద్రం ప్రారంభించటానికి అన్ని విధాల సహకరిస్తామని తెలి పారు. ప్రజలు అపో హలు వీడి నేత్రదానమునకు ముందుకు రా వాలని, నేత్ర దాన సమయ ములో కేవలం కార్నియా పొర మత్రమే తీసుకుంటారని దాని వల్ల కంటికి ఎలాంటి మార్పు కనిపించదని, నేత్రదానము చేయాలనుకునే వారు రెడ్ క్రాస్ ను 83320 21919 / 96666 29797 నందు సంప్రదించవచ్చు అని తెలిపారు కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఐ సెంటర్ కమిటీ సభ్యులు డాక్టర్ తిరుపతి నాయుడు, చంద్రకాంత్ నాయుడు, ఆలంబన జనార్దన్, అప్పా సుధీర్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న రెడ్ క్రాస్ ప్రతినిధుల బృందం

# స్థిమితం లేని పాఠశాల విద్యా విధానములో మార్పు రావాలి : ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

స్తిమితం లేని పాఠశాల విద్యా విధానంలో మార్పు రావాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర కార్య వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో అమలు కాబోతున్న విద్యా విధానంలో ఉపాధ్యాయులకు అన్యాయం జరిగే విధంగా అధికారులు తీసుకొనే నిర్ణయాలు రోజు రోజుకు మారిపోతున్నాయి. ఒక రోజు జరిగే వెబ్ ఎక్స్ సమావేశంలో జీ.ఒ 117ను రద్దు చేస్తామని చెప్పటం, ప్రతి పంచాయతీకి ఒక మోడల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని చెప్ప టం, తిరిగి మరొక రోజు జరిగిన వెబ్ ఎక్స్ సమావేశంలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉన్న కారణంగా ప్రతి పంచాయతీకి మోడల్ పాఠశాల ఏర్పాటు చేయడం లేదని ఆ గ్రామం లో ఉన్న ఉన్నత పాఠశాలలో ఇది వరకే ఉన్న 3,4,5 తరగతులతో పాటు 1, 2 తరగతులను కూడా కలిపి 1 నుండి 10 వ తరగతి వరకు ఒకే ప్రాంగణములో ఏర్పాటు చేస్తామని చెప్పటం చాలా అన్యాయం, దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలో చించి జీ.ఒ 117ను రద్దు చేసి విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి పంచా యతీకి ఒక మోడల్ పాఠశాల ఏర్పాటు చేసి బడుగు , బలహీన వర్గాల పిల్లల కు ప్రభుత్వం బడులు ముఖ్య ంగా ప్రాథమిక పాఠశాలలు అందుబాటులో ఉంచి బలోపేతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాం జనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె.చంద్ర శేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్‌టియు నేతలు

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల్ని జయప్రదం చేయండి

కూడేరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ ఆవరణలో ఉన్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర జరగనున్న జయంతి వేడుకలను జయప్రదం చేయాలని ఎమ్మార్పిఎస్, విహెచ్పిఎస్, వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుకగా కాకుండా, సామాజిక న్యాయం, సమానత్వం, మానవీయ విలువల పోరాటానికి గుర్తుగా ఘనంగా నిర్వహిం చాలని పిలుపు నిచ్చారు. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని.ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్ష లకు,హక్కుల కోసం పోరాటానికి అంకితమయ్యారు.రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపింది.సామాజిక, ఆర్థిక,రాజకీయ సమానత్వం ఆయన కల – అది నేడు కూడా శక్తివంతమైన మార్గదర్శకమని . డా.అంబేద్కర్ గారి జీవితం ఓ మహాగాథ. అనేక అవమానాలను ఎదుర్కొం టూ,వాటిని జ్ఞానంగా మలచ ుకుని,కోట్ల మంది నిరుపేదలకు ఆశాకిరణంగా మారిన యోధుడు. ఆయన జయం తి మనం ఒక్కరోజు గౌరవిం చాల్సి న వేడుక మాత్ర మే కాదు – అది మన జీవిత విధానమై మారాలని పిలుపు చ్చారు.ఏప్రిల్ 14న ఉదయం 10 గంట లకు కూడేరు మండల కేంద్రంలో డా.బీ.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు ప్రా రంభమవుతాయన్నారు. ఈ కార్యక్ర మంలో దళిత ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, సామాజిక ఉద్యమకారులు, మ హిళా నాయకురాళ్లు, విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.


బి.ఆర్.అంబేద్కర్

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పెద్దవడుగూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మండలంలోని చింతలచెరువు గ్రామానికి చెందిన బోయ రామాంజ నేయులు (49) చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. రామాంజనేయులు భార్య అనారోగ్యంతో మంచాన పడడంతో పాటు ఇద్దరు కుమార్తెలకు వివాహాలు చేసి అప్పులు కావడం వల్ల మనస్థాపానికి గురై శనివారం విషం సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు బాధితున్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమార్తె బోయ అఖిల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నాటక రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి
## లలిత కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు

అనంతపురం వైద్యం ఏప్రిల్ 13 ప్రభాతవా ర్తనాటకారంగా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని లలిత కళాపరిషత్ అధ్యక్ష కార్యదర్శులు గురు ప్రసాద్, పద్మజలు అన్నారు. ఆదివారం లలిత కళా పరిస్థితుల్లో నిర్వహించిన తెలుగు నాటక రంగస్థల దినోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ నాటక అవార్డు కమిటీలో లలిత కళాపరిషత్ కార్యదర్శి పద్మజాకు చోటు రావడం పట్ల పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఆమెను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా పలువురు కళాకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీరామ గోవింద సాగర్, సంఘాల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జె.సి

పెద్దపప్పూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం ముచ్చు కోట గ్రామంలో ఆదివారం జరిగిన తెలుగుదేశం పార్టీ యువనాయకుడు తాతిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి వివాహ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవ రులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్యే వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.


వధూవరులతో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

# గోరంట్ల వారి కేశఖండనకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

యల్లనూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మండలంలోని చింతకాయమంద గ్రామంలో ఆదివారం జరిగిన గోరంట్ల వారి నాగరంగయ్య మన వరాలు మానస కేశఖండన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. ఆయనకు ముందుగా వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన విందులో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన వెంట వైకాపా నాయకులు ఈశ్వర్‌రెడ్డి. పురుషోత్తంనాయుడు, రవి, జనార్ధన్, తదితరులు వున్నారు.


కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

# "ద లోటస్"లో ఘనంగా కిడ్స్ కాన్వకేషన్ ప్రోగ్రాం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీ, సంజీవనగర్‌రోడ్డులో వున్న "ద లోటస్ ఇంటర్‌నేషనల్ స్కూల్"లో ఆదివారం కిడ్స్ కాన్వకేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఒ నాగరాజు, ఎంఇఒ-2 గోవిందరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కాన్వకేషన్ కార్యక్ర మానికి చిన్నారులు చక్కని కాన్వకేషన్ దుస్తులు ధరించి హాజరయ్యారు. వారికి ఎంఇఒలు సర్టిఫికెట్లు అందచే శారు. ఈ సందర్భంగా ఎంఇఒలు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల చదువుకు, వారి ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగ పడుతాయని వారు పేర్కొన్నారు. అనంతరం చిన్నారులు ఆటపాట లతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె.బాలు, పి.సురేష్, కె.ప్రవీణ, ప్రిన్సిపాల్ కె.స్వాతి, టివి శిరీష, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం

# అనాథ వృద్ధున్ని అక్కున చేర్చుకున్న వృద్ధాశ్రమం

అమడగూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

నా అన్న వాళ్ళు వున్నా ఆలనా పాలన చూడకపోవడంతో స్థానికులే నడవ లేని వృద్ధున్ని తీసుకొచ్చి ఆమడుగూరు మండల కేంద్రంలో వదిలేసిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. నల్లచెరువు గ్రామానికి చెందిన గంగులప్ప నడవ లేని వృద్ధుని ఆలనా పాలన చూసేవారు ఎవరూ లేకపోవడంతో నల్లచెరువు స్థానికులే కొందరు అతన్ని తీసుకువచ్చి అమడగూరు బస్టాండ్‌లో వదిలేసి వెళ్లారు. ఆ విషయం తెలుసుకున్న ఆమడగూరు మండలం గాజులపల్లికి చెందిన శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి గంగులప్ప వద్దకు చేరు కొని ఆయన పరిస్థితిని ఆరా తీసి అక్కున చేర్చుకున్నారు. భజంత్రీ మూర్తి డైమండ్, సర్పంచు స్థానికుల సహకారముతో అతనికి స్నానం చేయించి కొత్త దుస్తులు వేసి వృద్ధాశ్రమానికి తీసుకెళ్లారు. వృద్ధాశ్రమ నిర్వాహకురాలి ఔదార్యం పట్ల పలువురు శభాష్ అరుణజ్యోతి అంటూ కొనియాడుతున్నారు.


వృద్ధునితో మాట్లాడుతున్న అరుణజ్యోతి

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో కళాశాల ఫస్ట్ వచ్చిన అమృత

అమడగూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమడగూరు మోడల్ కళాశాలలో బైపిసి విభాగ ంలో వల్లిపి అమృత 949/ 1000 మార్కులతో కళాశాల ఫస్ట్ వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఒడిసి మండలం డబురు వారిపల్లికి చెందిన వి.కాంతమ్మ, వి.తిరుపత య్యల కుమార్తె వి.అమృత అమడగూరు మోడల్ కళాశాలలో బైపిసి విభాగంలో మొదటి సంవత్సరం 414/ 440 మార్కులు సాధించి ఫస్ట్ వచ్చింది. ద్వితీయ సంవత్సరం ఫలితా ల్లో 949/1000 మార్కులతో కళాశాల ఫస్ట్ వచ్చింది. ఈ సందర్భంగా విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.


అమృత

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పెద్దవడుగూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌లో 1992 సంవత్సరం 10వ తరగతి చదివిని పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులైన చలపతి, బాబాఫకృద్దీన్, రామకృష్ణ, ప్రస్తుత హైస్కూల్ హెచ్‌ఎం సుధాకర్‌బాబులను శాలువాలతో ఘనంగా సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. తమతో పాటు 10వ తరగతి చదివి మృతి చెందిన తమ తోటి విద్యార్థులను గుర్తు చేసుకుని వారు ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించారు. అలాగే చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించారు. 32 సంవత్సరాల తరువాత కలిసిన విద్యార్థులు సంతోషంగా ఉల్లాసంగా వారి బాగోగులు చెప్పుకుంటూ గత స్మృతులను నెమరు వేసుకుంటూ ఆనందంతో గడిపారు. పెద్దవడుగూరు హైస్కూల్‌కు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సందర్భంగా 1992 బ్యాచ్ పదవ తరగతి చదివిన విద్యార్థి అయినటువంటి వి.అనిల్ కుమార్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని స్కూల్ హెచ్‌ఎం సుధాకర్‌బాబుకు అందిస్తానని చెప్పడం జరిగింది. అలాగే రాజేశ్వరి అనే విద్యార్థిని కూడా 20 వేల రూపాయలు తన వంతు సహాయాన్ని స్కూలుకు అందిస్తానని హామీ ఇవ్వడంతో హెచ్‌ఎం వారిని అభినందించారు.

# అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్

పెద్దవడుగూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

మండలంలోని దిమ్మగుడి గ్రామంలో అక్రమంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న చాకలి శంకర్ అనే వ్యక్తిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ అక్రమంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి మద్యం విక్రయిస్తున్న శంకర్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.


స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్‌ఐ

# అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని బస్టాండ్ సర్కిల్‌లో వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు భారతరత్న, రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహాన్ని శుభ్రపరచి, పాలాభిషేకం చేసి, దీపాలు వెలిగించి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జ్ అంకాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించినా ఏ రోజు కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను గౌరవించిన పాపాన పోలేదన్నారు. రాహుల్‌గాంధీ భారతీయ జనతా పార్టీ రాజ్యాంగాన్ని మారుస్తోందని దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను భారతీయ జనతా పార్టీ ఎంతో గౌరవించి భారతరత్న ఇచ్చిందని, ఆయన ఆశయాలకు అనుగుణంగానే ఈ రోజు దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశంలో వున్నటువంటి అన్ని వర్గాలను కలుపుకొంటూ పరిపాలన అందిస్తున్నారని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు సింగిరి లక్ష్మీనారా యణ, జిల్లా గ్రంథా లయ కన్వీనర్ గంగాధర్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు యు.కృష్ణమోహన్‌రాజు, మాజీ అధ్యక్షుడు ఎం.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సింగిరి రవితేజ, ఉపాధ్యక్షులు సుబ్బయ్య, వీరభద్రయ్య, ప్రవీణ్, నాగరాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వై.శివయ్య, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

# విందుకు హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి మండలంలో ఇగుదూరు గంగమ్మ దేవస్థానం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన విందుకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి హాజ రయ్యారు. ముందుగా ఆయన ఇగు దూరు గంగమ్మతల్లిని దర్శిం చుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో ఆయన పాల్గొ న్నారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.


మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

# టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన పల్లె

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : మండల పరిధిలోని చింతమానుపల్లి పంచాయితీ కమ్మవారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్య కర్త చంద్రశేఖర్ నాయుడు ద్విచక్ర వాహనం అదుపు తప్పి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదివారం ఆ గ్రామానికి వెళ్లి చంద్రశేఖర్ నాయుడు మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి చంద్రశేఖర్ నాయుడు మృతి చెందడం చాలా బాధాకరం అన్నారు. కటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. కుటుంబానికి అన్ని విదాలా సహకా రం అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పల్లె వెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఇంటర్‌లో సత్తా చాటిన అమ్మ విజ్ఞాన్ విద్యార్థులు

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాల్లో స్థానిక అమ్మ విజ్ఞాన్ విద్యార్థులు సత్తా చాటి మండల టాపర్‌గా నిలిచారు. శనివారం ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో పి లోకనాథ్ బైపిసి ద్వితీయ సంవత్స రంలో 1000/902 మార్కులు మొద టి సంవత్సర ఫలితాల్లో కేశవ సిఈసి 500/463 మార్కులు సాధించారు. అదే విదంగా సీనియర్ బైపిసిలో కల్పన 883, సుస్మిత 757, ఎంపీసిలో నందిని 760, ఆశోక్ 690, చందు 684, సిఈసిలో తేజవర్ధన్ 853, రెడ్డిశేఖర్ 767, భానుప్రసాద్ నాయక్ 684, ఇంటర్ మొదటి సంవత్సరం బైపిసిలో ఆలియా 369, హరిత 325, అక్షయా 315, ఎంపీసిలో ఆల్ఫియా 344, లావణ్య 324, సిఈసిలో దేవేంద్ర 400, యశ్వంత్ 369లు అత్యధికంగా మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బాబ్జాన్ మాట్లాడు తూ... తమ కళాశాల విద్యార్థులు మండలంలోనే అత్యధికంగా మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచి సత్తా చాటినందనందుకు గర్వంగా ఉందన్నారు. వారికి అభినందనలు తెలియచేస్తున్నానన్నారు. ఇంతటి విజయానికి కారకులైన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాన్నారు.


లోకనాథ్,


కేశవ

# పుంగనూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
## - కదిరికి చెందిన మహిళ టీచర్ అక్కడికక్కడే మృతి
## - భర్త, కూతురుకు తీవ్ర గాయాలు

కదిరి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

పుంగనూరు సుగాలి మిట్ట వద్ద ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కదిరి మండలం బాలప్పగారి పల్లిలో టీచర్‌గా పని చేసే శారద(45) అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె భర్త వెంకటరమణ, ఆమె కుమార్తె కీర్తనలకు సైతం తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వీరిరువురిని వెంటనే బెంగళూరుకు మెరుగైన వైద్య చికిత్స కోసం తరలించారు. తీవ్రంగా గాయపడిన వెంకటరమణ ములకలచెరువు సమీపంలోని సోంపల్లిలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. శారద మృతదేహాన్ని మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచారు. కదిరికి చెందిన ఈ దంపతులు కొత్త కారు కొనుగోలు చేసి అరుణాచలంలో స్వామివారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. పుంగనూరు సుగాలి మిట్ట వద్ద వేగంగా దూసుకొచ్చిన లారీ వీరు ప్రయాణిస్తున్న కారును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. పోస్టుమార్టం అనంతరం ఈమె మెట్టినిల్లు కలకడకు తరలించనున్నారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీచర్ శారద (ఫైల్)

# ప్రశాంతంగా గురుకులాల ప్రవేశ పరీక్ష

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలలో 2025-26 సంవత్సరానికి గాను 5వ తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంనకు ప్రవేశ పరీక్ష 13న ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు డిసిఓ కె.జయలక్ష్మి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. 5వ తరగతికి మొత్తం 7595 మంది అప్లై చేయగా 6972 మంది పరీక్షకు హాజరయ్యారు. 625 మంది హాజరు కాలేదని తెలిపారు. ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంనకు మొత్తం 4945 మంది అప్లై చేయగా 4099 మంది పరీక్షలకు హాజరయ్యారు. 847 మంది హాజరు కాలేదని తెలిపారు.

# బొంబాయిలో కష్టజీవితం.. విజయవాడలో కూతురి విజయకేతనం!

## పేదరికంపై గెలుపు.. 990 మార్కులతో అద్భుత విజయానికి నాంది! తల్లిదండ్రుల త్యాగానికి గర్వకారణం - కష్టాల కొలిమిలో మెరిసిన తార.. జాహ్నవి అపూర్వ విజయం!


జెట్టి జాహ్నవి.

విడపనకల్లు ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
శ్రమను నమ్ముకున్న వారు ఎప్పుడూ జయిస్తారు అన్న నానుడి సాక్షాత్కారమైన కథ ఇది. గడేకల్లు గ్రామానికీ చెందిన జెట్టి జాహ్నవి అనే యువతీ ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్ (ఎంపీసీ)లో అత్యుత్తమంగా 990 మార్కులు సాధించి, తన ప్రతిభను నిరూపించుకుంది. ఆమె శ్రీ చైతన్య కాలేజీ, విజయవాడలో చదువుకుంటోంది. బతుకు తెరువు కోసం బొంబాయికి వలస వెళ్లిన తల్లిదం డ్రులు శ్రీనివాసులు, లీలావతి దంపతులు తమ కుమార్తె విద్యాభ్యాసానికి ఎంతో కష్టపడుతున్నారు. వీరికి జాహ్నవి తో పాటు ఒక కుమారుడు కూడా ఉన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంత ంత మాత్రంగా ఉన్నప్పటికీ, తమ పిల్లల విద్యకు ఎటువంటి రాజీ పడకుండా వారిని ఉన్నత చదువులు చదివించాలనే తపనతో వారు బొంబాయిలో కష్టపడి పని చేస్తున్నారు. వారి కష్టానికి ప్రతిఫలంగా జాహ్నవి ఈ అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుంది. అతి సామాన్య కుటుంబానికి చెందిన జాహ్నవి, తల్లిదండ్రులు దూరంగా ఉన్నప్పటికీ, వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ చదువులో అసాధారణమైన ప్రతిభ కనబరిచింది. ఆమె సాధించిన మార్కులు ప్రతి గ్రామీణ విద్యార్థికి ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా జాహ్నవి, "నా తల్లిదండ్రులే నాకు ఆదర్శం. వారి కష్టాలే నాకు బలం. వారి కలలను నె రవేర్చే దిశగా నేను ముందు కెళ్తాను" అంటూ భావోద్వే గానికి లోన య్యింది. జాహ్నవి భవిష్యత్తులో ఇంజనీరి ంగ్ చదవా లని లక్ష్యంగా పెట్టుకుంది. ఆమె తన కలలను సాకారం చేసుకోవడానికి మరింత కష్టపడ తానని ధీమా వ్యక్తం చేసింది. ఈ సందర్భం గా జాహ్న వికి కుటుంబ సభ్యులు, కళాశాల యాజమాన్యం, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. "మా పిల్లల భవిష్యత్తు బాగుండాలనే ఆశతో మేము ఎన్ని కష్టాలు పడినా భరించగలం. జాహ్నవి చదువులో ఇంత గొప్ప ఫలితాన్ని సాధించడం మా కష్టానికి ఫలితం" అని తల్లి, తండ్రులు తమ సంతోషాన్ని వెల్లడించారు. జాహ్నవి సాధించిన ఈ గొప్ప విజయం గడేకల్లు గ్రామానికి, ఆ గ్రామంలోని యువతకు స్ఫూర్తిదాయకంగా నిలు స్తోంది. తల్లిద ండ్రులు తమ కష్టంతో కూతురును చదివిస్తే, కూతురు తన ప్రతిభతో వారి కష్టాన్ని మరిపించేలా చేసిందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. జాహ్నవి విజయం నిజంగా అభినందనీయం!

# టిటిడి పై దుష్ప్రచారం చేస్తున్న భూమన కరుణాకరరెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

## - ప్రభుత్వ విప్ కాలవ డిమాండ్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

కణేకల్లు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:
టిటిడి పవిత్రతను పనిగట్టుకుని దెబ్బతీయటానికి ప్రయత్నిస్తున్న వైకాపా నాయకుడు భూమన కరుణారెడ్డిపై క్రిమినల్ కేస్ నమోదుచేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని కణేకల్లులో ఆయ న ఆదివారం మీడియాతో మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలపై దుష్ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. అత్యంత పురాతనమైన హైందవ మతాన్ని ఆచరించేవారు ఆ దేవదేవుడు, కలియుగ ప్రత్యక్ష దైవమె న ఆ వెంకటేశ్వరస్వామిని అత్యంత భక్తి శ్రద్ధలతో, విశ్వాసంతో ఆరాదిస్తు న్నారన్నారు. వారి మనోభావాలు, టిటిడి పవిత్రతను దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం హిందూమత విశ్వాసాలను కించపరచడమేనన్నారు. ప్రతి ఒక్కరు తమ మతాన్ని ఏ విధంగా ప్రేమిస్తూ, ఇతరుల మతాలను ఏవిధంగా గౌరవిస్తారో తాను అలాగే చేస్తానన్నారు. అయితే వైకాపా కు చెందిన జగన్, కరుణాకర్‌రెడ్డిలు అటూ, ఇటూ కానివారని తెలియచేశారు. ఇంట్లో క్రైవస్త మతాన్ని అనుసరిస్తూ, బయట తాము హిందూవుల మంటూ మభ్యపెట్టాడా నికి ప్రయత్ని స్తున్నారన్నారు. ఇలాంటి వారిపట్ల అప్రమత ంగా ఉండాలని ప్రజలకు సూచించారు. హిందువుల వ ం నో బ ా వా ల న ు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న కరుణాక ర్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లాలెప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆనంద రాజులు, చాంద్ బాషా, బిపి రమేష్, మిల్లు చంద్ర, నాగభూషణం, గోపాల్, గోపులాపురం ఆది తదితరులు పాల్గొన్నారు.

# సంగమేశ్వర స్వామి దర్శించుకున్న రిటైర్డ్ హైకోర్టు జడ్జి

కూడేరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
స్థానిక మండల కేంద్రంలోని కూడేరులో దక్షిణ భారతదేశంలోని మహా పుణ్యక్షేత్రమైన శ్రీజోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా రిటైర్డ్ హైకోర్టు జడ్జి బందారు శ్యామసుందర్ ఆదివారం రోజున దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు, అర్చకులు ఆయనతో ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా కూడేరు గ్రామ స్థానికులు బాల్య స్నేహి తులు, శ్రేయోభిలాషులు ఆయన ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. జడ్జి యొక్క సొంత గ్రామం కూడేరు కావడంతో ఆయన ప్రతి ఒక్కరిని ఆత్మీయతంగా పలకరించి నూతన రథోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో అర్చకులు ప్రవీణ స్వామి, తెదేపా నాయకులు బాటా వెంకటేష్, కొత్తపల్లి బ్రహ్మయ్య, జయప్రకాష్ గౌడ్, మద్దినేని శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, అంకే బీమా, ఎద్దుల సుధాకర్ నాయుడు, రామకృష్ణ, దళిత నాయకులు మనవుల రామాంజ నేయులు తదితరులు పాల్గొనగా రిటైర్డ్ జడ్జి వెంట ఏఎస్ఐ రామానాయుడు తమ సిబ్బంది ఉన్నారు.

# గాస్పల్ హాల్ అసెంబ్లీ చర్చి నుండి జిహెచ్ ఫిలిప్, రిటైర్డ్ ఎంఈఓ విజయ్ కుమార్ బహిష్కరణ


విలేకర్లతో మాట్లాడుతున్న చర్చి పెద్దలు

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో
స్థానిక గాస్పల్ హాల్ అసెంబ్లీ చర్చ్‌లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘ పెద్దగా ఉన్నటువంటి జిహెచ్ ఫిలిప్, రిటైర్డ్ ఎంఈఓ విజయ్ కుమార్ అనేక అక్రమాలకు పాల్పడడంతో ఇద్దరినీ బహిష్కరిస్తున్నట్లు స్థానిక సంఘ కాపరి టిపి వరప్రసాద్ రెడ్డి, సంఘ పెద్దలు ఆదినారాయణ, ఆసాఫ్ హేరాల్డ్, దేవవరం, సంఘ సభ్యులు కాంతి ఐజక్ అరోరా, రూబేన్, కాంతి జాన్ వెస్లీ, ప్రసాద్, సంఘ సభ్యులు విలేక రుల సమావేశంలో తెలియజేశారు. సహోదరుడు జిహెచ్ ఫిలిప్ నిరంకుశ ధోరణిలో తోటి సంఘ పెద్దలను పక్కనపెట్టి తన ఇష్టం వచ్చినట్లు చర్చి డబ్బులను పక్కదోవ పట్టించి లెక్కలు చూపకుండా చర్చి డబ్బులు వాడ ుకున్నట్లు స్థానిక సంఘ పెద్దలు తెలియజేశారు. గాస్పల్ హాల్ అసెంబ్లీ స్థాపించినప్పటి నుండి కోర్ట్ రోడ్డులో గల ఆంధ్రబ్యాంకులో బ్యాంకు ఖాతాను ప్రారంభించారు. అయితే జిహెచ్ ఫిలిప్ ఆంధ్రాబ్యాంకులో గల చర్చి బ్యాంకు ఖాతాను తన ఇంటి దగ్గరలో జేఎన్టీయూ వద్ద ఉన్న ఆంధ్రప్రగతిగ్రామీణ బ్యాంకుకు మార్చుకోవడం జరిగిందన్నారు. తర్వాత సంఘ పెద్దలు అందరూ ఆ బ్యాంకు ఖాతాను చర్చి దగ్గరలో ఉన్న ఆంధ్రబ్యాంకు లోకి తిరిగి మార్చవలసిందిగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారిని కోరడం జరిగిందని, అయితే జెఎన్‌టియు వద్ద గల ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో జిహెచ్ ఫిలిప్ కొత్త బ్యాంకు ఖాతాను ప్రారంభించి పాత బ్యాంకు ఖాతాలోని నగదును కొత్తగా ప్రారంభించిన బ్యాంకు ఖాతాలో దాదాపు 40లక్షలు ఫిక్స్డ్ డిపాజిట్స్ చేసుకున్నారన్నారు. తిరిగి చర్చి వారందరూ ఈ డిపాజిట్లు విష యం తెలుసుకుని కోర్టు రోడ్డులోగల ఆంధ్రబ్యాంకుకు ఆ నగదును ట్రాన్స్ఫర్ చేయాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారికి లేఖ ఇవ్వడం జరిగింద న్నారు. అయితే ఇంతవరకు ఆ నగదును ఆంధ్రబ్యాంకులో ట్రాన్స్ఫర్ కాకుండా జిహెచ్ ఫిలిప్ ఆ బ్యాంక్ మేనేజర్‌తో కుమ్మక్కై నగదు ట్రాన్స్ఫర్ కాకుండా ఆపారని, అంతేకాకుండా సంఘ పెద్దలకు నగదు వివరాలను తెలుపకుండా తన ఇష్టానుసా రం చర్చి సమావేశాలకు హాజ రు కాకుండా, బ్యాంకు లావాదే వీలు చర్చికి తెలుపకుండా, ప్రవ ర్తిస్తున్న కారణంగా సంఘ పెద్దలందరూ గట్టిగా అడగడంతో తను చర్చికి రాకుండా వేరే చర్చ్ ప్రారంబి ంచి గాస్పల్ హాల్ అసెంబ్లీకు చెందిన నగదును తాను తీసుకొని వెళ్ళిపో యారు. ఆర్థిక సంవత్సరం కూడా పూర్తి కావడంతో నేడు సంఘ పెద్దలందరూ జిహెచ్ ఫిలిప్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. అంతేకా కుండా జిహెచ్ ఫిలిప్ గాస్పల్ అసెంబ్లీ పేరుతో తన ఇంటి అడ్రస్ పెట్టుకొని సొసైటీ స్థాపించారు. చర్చి అడ్రస్ కాకుండా తన ఇంటి అడ్రస్‌ను అందులో పెట్టడం జరిగిందన్నారు. తర్వాత నేటి వరకు ఎటువంటి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయకుండా తనకు సంబంధించిన వారిని ఆ కమిటీలో వేసుకొని గాస్పల్ అసెంబ్లీ సొసైటీ నాదే అని చెప్పుకుంటూ ఫారిన్ ఫండ్స్ కూడా వసూలు చేస్తున్నాడని మా దృష్టికి వచ్చిందని, కావున సంఘం అందరూ కలిసి జిహెచ్ పిలుపును గాస్పల్ హాల్ అసెంబ్లీ సంఘం నుండి బహిష్కరి స్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు. తదుపరి ఈ బ్యాంకు నగదుకు సంబంధించి త్వరలోనే చట్టపరంగా ముందుకు వెళ్తామని సంఘ పెద్దలు, సంఘ సభ్యులు తెలిపారు.

# అల్పాహార కార్యక్రమానికి హాజరైన ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి


ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధికి జ్ఞాపిక అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
తాడిపత్రి పట్టణానికి చెందిన రజక కార్పోరేషన్ డైరెక్టర్ ఎల్లన్న గారి రామాంజనేయులు ఆహ్వానం మేరకు ఆదివారం ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పాల్గొన్నారు. తాడిపత్రి పట్టణంలో జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో శనివారం జరిగిన బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు ఆదోని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం రామాంజనేయులు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. అనం తరం రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు ఆదోని ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి చిత్రపటం అందచేశారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు చాలా కష్టపడ్డా రని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా ఇన్‌చార్జ్ అంకా ల్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, బిజెపి నాయకులు శేషఫణి, బిజెపి గ్రంథాలయ కన్వీనర్ గంగాధ ర్‌యాదవ్, చేనేత సెల్ కన్వీనర్ నారా యణస్వామి, ఓబిసి మోర్చా నాయకులు నాగరాజు, శివ, సం జీవ, నాగమునయ్య, పుట్లూరు మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, ఏబివిపి నాయకులు అఖిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వవాహనంపై విహరించిన శ్రీరంగనాథస్వామి


అశ్వవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి

తాడిపత్రిరూరల్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
మండలంలోని ఆలూరులో వెలసిన శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి అశ్వవాహ ంపై విహరించారు. ఉదయం ఆలయంలో అర్చకులు యోగానందశర్మ స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి రాత్రి అశ్వవాహనంపై ఆలూరు గ్రామంలోని వీధుల్లో మేళతాళాల నడుమ అంగరంగవైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా పారవేట కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది కాశీ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కేశఖండనకు హాజరైన ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
యల్లనూరు మండలం చింతకాయమంద గ్రామానికి చెందిన గోరంట్ల వారి నాగరంగయ్య మనవరాలు మానస కేశఖండన కార్యక్రమానికి ఎన్ఆర్ఐ వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, మండల జెడ్‌పిటిసి బోగతి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. వారికి వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో వారు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితం..జేసీడీఆర్ సొంతం..!

## ః జేసీడీఆర్ కళాశాల..ఆణిముత్యాలకు కార్యశాల..! - మొదటి ఏడాది 78%, రెండో ఏడాది 83%.


జేసీ దివాకర్‌రెడ్డి జూనియర్ కళాశాల, యాడికి.


త్రిష్ణసాయి,


నీరజ,


హిమబిందు,


హిమబిందు,

యాడికి(తాడిపత్రి), ఏప్రెల్ 13, ప్రభాతవార్తః యాడికి మండలంలోనే గాక పెద్దవడుగూరు, తాడిపత్రి రూ రల్ ప్రాంతాల పేద విద్యార్థులకు గత 33 ఏళ్లుగా విద్యాబాటలు వేస్తూ ముందుకు సాగుతున్న స్థానిక జేసీ దివాకర్‌రెడ్డి జూనియర్ కళాశాల విద్యా ర్థులు ఈ ఏడాది ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాల్లో కూడా తమదైన ప్రతిభను చాటారు. మెరికల్లాంటి విద్యార్థులు, ధనవంతుల పిల్లలు పెద్ద పెద్ద కార్పోరేట్ కళాశా లల వైపు మొగ్గుచూపి అటువైపు వెళ్లగా అరకొర మార్కులతోనూ, ఆర్థిక ఇబ్బందులతోనూ అటువైపు వెళ్లలేని పేద విద్యార్థులకు ఈ కళాశాల పెద్దది క్కుగా మారింది. అలాంటి విద్యార్థులను కూడా మెరికల్లా తీర్చిదిద్ది మెరుగైన ఫలితాలు సాధిస్తూ స్థానిక జేసీడీఆర్ కళాశాల మూడు దశాబ్దాలకు పైగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుం టోంది. 2024-25 విద్యా సంవత్సరంలో 13 మంది ఇంటర్ ప్రథమ విద్యార్థులు 400కు పైగా మార్కులు, అయి దుగురు ద్వితీయ ఇంటర్ విద్యా ర్థులు 900కు పైగా మార్కులు సాధించి తమ సత్తాచాటారు. త్రిష్ణసాయి అనే ప్రథమ ఇంటర్ ఎంపీసీ విద్యార్థిని 470కి 453 మార్కులు, నీరజ అనే ప్రథమ సీఈసీ విద్యార్థిని 500కు గానూ 449 మార్కులు, హిమబిందు ద్వితీయ ఎంపీసీలో 1,000కి 960 మార్కు లు, దీపిక ద్వితీయ సీఈసీలో 1,000కి 944 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 106 మంది విద్యార్థు లకు గానూ 83(78%) మంది ఉత్తీర్ణులైనట్లు, ఇంటర్ ద్వితీయ సంవత్స రంలో 102 మంది విద్యార్థులకు గానూ 85 (83%)మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు కళశాల ప్రిన్సి పాల్ హరినాథరెడ్డి తెలి పారు. పట్టుదల, క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించిన విద్యా ర్థులను కళశాల ప్రిన్సిపాల్ హరినాథరెడ్డి, అధ్యాప కులు బసవరాజు, నరసింహులు సుబ్బ రాయుడు, జగ్గయ్య, విరుపాక్షిరెడ్డి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

# వేలాది మంది జన సమూహం మధ్య శ్రీచిక్కణేశ్వరస్వామి రథోత్సవం.

## స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి.


రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ, బిజెపి నాయకులు


స్వామివారి రథోత్సవంకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి.

కణేకల్లు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:
కణేకల్లు మండల కేంద్రంలో వెలసిన శ్రీచిక్కనేశ్వర స్వామి వారి రథోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ముందుగా ఉదయాన్నే శ్రీ చిక్కనేశ్వరస్వామికి వివిధ అభిషేకాలు, పూజలు నిర్వహించి మడుగు తేరు వద్ద ముగ్గులు వేసి బలిహారం సమర్పించి మడుగు తీరని లాగారు. ఈ రథోత్సకార్యక్రమానికి ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాయదుర్గం వైసీపీ సమన్వయర్త మెట్టు గోవిందరెడ్డి, బిజెపి నాయకులు వసుంధరదేవి, బిజెపి, టిడిపి, వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆదివారం సాయంత్రం వేలాది మంది భక్తుల నడుమ ఓం నమశివాయ అంటూ నినాదాలు చేస్తూ శ్రీ చిక్కనేశ్వరస్వామి రథోత్సవం పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. రథోత్సవానికి భారీ గజమాలలో అలంకరించి ప్రత్యేకంగా అలంకరించి పుష్పాలతో దేవాలయములోను ఆలయ ప్రాంగ ణంలో చూడముచ్చటగా అలంకరించారు. అనంతరం తీర్థ ప్రసాదం వితరణ నిర్వహించారు. ఈ ప్రసాద కార్యక్రమంలో కొన్ని వేల మంది భక్తులు పాల్గొ న్నారు. స్వామివారి రథోత్సవంకు కొన్ని వేల మంది భక్తులు తరలివచ్చారు. ఈ రథోత్సవంలో భక్తులు, ప్రజలకు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. చల్లని మజ్జగను మరియు పళ్ళరసాలను, బెల్లం పాకాలను ప్రజలకు భక్తులు అంది ంచారు. స్వామివారి రథోత్సవం బయలుదేరి మందు బాణాసంచా పేల్చుతూ మేళా తాళాలతో వివిధ వేషదారణలతో సందడిలో భక్తులు శంబో శంకర అంటూ నినాదాలు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుం డా ఎస్సై నాగమధు తన సిబ్బందితో గట్టి భందోబస్తు నిర్వహిం చారు. ఆర్టీసి బస్సులను రూట్ మళ్లించార. రథోత్సవం నిర్వహించే ప్రదేశాల్లో పార్కింగ్ పెట్టకుండా వాహనాలు నిలఫకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# అంగరంగ వైభవంగా సంగమేశ్వర స్వామి పారవేట ఉత్సవం


విద్యుత్ దీపాల అలంకర ణతోదేవా లయం


శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి మూల విరాట్

కూడేరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆది వారం రాత్రి పారవేట ఉత్సవం, పరుష భక్తులతో స్వామివారి ఆలయ ప్రాం గణ మంతయు కిటకిటలాడింది. జిల్లా నలుమూలాల నుండే కాక పక్క రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్ర దేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి భక్తులు తండోపత ండాలుగా కదిలి వచ్చి శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వాముల వారిని దర్శించుకుని భక్తులు మొక్కులు సమర్పించారు. శ్రీ జోడి లింగాల సంగమేశ్వరస్వామి ఆదివారం పరుసు సందర్భంగా ఆణిము త్యాలు పౌరాణిక నాటకము దేవాదాయ శాఖ వారిచే నాటకముల ప్రదర్శిం చబడింది ఈ సందర్భంగా కూడేరు పోలీస్ స్టేషన్ అప్ గ్రేడ్ సిఐ రాజు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు పర్యవేక్షించారు. ఆలయ ప్రాంగణం అం తా మహిళా భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారి దర్శన నిమిత్తం వచ్చినటువంటి భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకేరమేష్ బాబు, ఎండో మెంట్ క్లర్క్ సాయి అన్ని మౌలిక వసతులు భక్తులకు ఏర్పాటు చేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమా ల్ని స్వామివారి మొక్కుబడులుగా దాతలు పంపిణీ చేశారు. విద్యుత్, త్రాగునీరు అన్నదాన ప్రసాద కార్యక్రమాల తదితర ఏర్పాలను దగ్గర ఉండి ఆలయ అధికారులు పర్యవేక్షించారు,

# అనంతపురం జిల్లా దళితులపై సర్వధర్మ ఆశ్రమంలో దౌర్జన్యకాండ

## అనంతపురం ప్రెస్ క్లబ్ లో దళిత నాయకుల మీడియా సమావేశం


సర్వ ధర్మ ఆశ్రమంలో చైత్రమాస నవ రాత్రు పూజలు నిర్వహిస్తున్న భక్తులు (ఫైల్ ఫోటో)


సామూహిక వ్రతం నిర్వహిస్తున్న భక్తులు ( ఫైల్ ఫోటో)

అనంతపురం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త బ్యూరో :
మైసూరు సర్వ ధర్మ ఆశ్రమంలో దళితులపై విచక్షణాం హితంగా కులం పేరుతో దూషిస్తూ దాడి చేశారని అనంతపురం శ్రీ సద్గురు అన్వరానంద బాబా సేవా సమితి అధ్యక్షులు అక్కులప్ప మాదిగ, లక్ష్మణమూర్తి మాదిగ, రామాంజనేయులు మాదిగ, దళిత మహిళ లక్ష్మీ, గలవాయిపల్లి గంగమ్మ ఆరోపిం చారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఉగాది సంవత్సరాది పర్వది నాన లోక కళ్యాణం కోసం సర్వధర్మ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సద్గురు మమతమ్మ అమ్మ వారి ఆధ్వర్యంలో మైసూరు సర్వ ధర్మ ఆశ్రమంలో చైత్ర నవరాత్రుల విశేష పూజా కార్యక్ర మాన్ని నిర్వహించామన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కళ్యాణదుర్గం, అనం తపు రం ప్రాంతాలకు చెందిన దళితులు, ఇతర భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో నవరాత్రి పూజా కార్యక్రమంలో పాల్గొన్నామన్నారు. అయితే దీనికి ఓర్వలేని కబీర్ కిరణ్ అనుచరులు కేశవ రాయుడు కళ్యాణ దుర్గం బి.వి కుళాయప్ప, జండూ రమేష్, రాయదుర్గం కేకేటి వెంకటేష్ , తెనగల్లు గోపాల్, మహం తాపురం రమేష్, హైదరాబాద్ బాబురావు, రామచం ద్రరావు, తిమ్మా పురం గోవిందప్పలు పూజా కార్యక్రములు జరుపకుండా అనేకమైన ఆటంకములు కల్పించారన్నారు. అయినా శిష్య భక్తాదులు ఓర్పు తో, మోనంతో మూడు రోజులపాటు పూజలు నిర్వహిం చామన్నారు. 4వ రోజు పీఠాధి పతి మమ తమ్మ అమ్మవారి సోదరుడు కబీర్ కిరణ్ అను చరులు వందలాది మంది ని తెనగల్లు, కుందుర్పి, మహంతపురం ఇతర గ్రామముల నుండి శిష్య భక్తా దులు ముసుగులో రౌడీలను రప్పించి,మద్యం పోసి సాయంకాలము పూజలు జరగకుండా అడ్డుకో వడమే కాకుండా శిష్య భక్తాదులపై మారణాయుధాలతో దాడి చేసి పలువురిని గాయపరి చారన్నా రు. దళితులను కులం పేరుతో దూషిస్తూ దుర్భాషలాడుతు వెంట పడి మహి ళలు, చిన్నపిల్లలను సైతం ఆశ్రమం నుండి తరిమివేశారన్నారు. గాయపడిన క్షతగాత్రులను మైసూరు కె.ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎం ఎల్ సి కే సుగా నమోదు చేసుకుని చికిత్సలు అందజేశారు అన్నారు. అయితే ఈ సంఘట నపై కె ఆర్ ఎస్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. గతంలో దళవాయిపల్లి దళిత మహిళ గంగమ్మను ఆశ్రమంలో చితకబాదిన సంఘటన మరు వకముందే ఈ దాడులు జరగడం దురదృష్టకర మన్నారు. కబీర్ కిరణ్ ముఖ్య అనుచరుల ఆగడాలు మితిమీరి పోతున్నా యని, ప్రశాంతతకు మారుపేరుగా ఉండాల్సి న ఆశ్రమం అసాంఘిక కార్యక్ర మాలకు నిలి యంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. శిష్య భక్తాదుల విరాళాలు ఆశ్రమ అభివృద్ధికి కాకుండా తాగుబోతు రౌడీలకు, పోలీస్ ంగానికి పోషించు టకు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. శ్రీ సద్గురు అన్వరానంద బాబా ఆశ యాలకు కళంకితం తీసుకొ స్తున్న అక్రమార్కులకు భక్తులే బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దీపావళి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# జీఓ నెంబర్ 35తో ఏఓలకు అన్యాయం

## - ఎపిపిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం నేతలు



జడ్‌పి కార్యాలయం

అనంతపురం సిటీ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త
పంచాయితీరాజ్‌శాఖలో పరిపాలన సంస్కరణలకోసం తీసుకొచ్చిన జీవో 35 వల్ల జిల్లా పరిషత్ పరిధిలోని పరిపాలన అధికారులకు పదోన్నతులలో అన్యాయం జరుగుతోందని ఏపిపిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం నేతలు పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి పరిపాలన సంస్కరణలను ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం స్వాగతి స్తోందన్నారు. అయితే పాలన సంస్కరణల్లో భాగంగా విడుదల చేసిన జీవో నెంబర్ 35 వల్ల మండల పరిషత్‌లలో పని చేస్తున్న పరిపాలన అధికారులకు ఎంపిడిఓ పదోన్నతి కోటా కేటాయింపులో తీరని అన్యాయం జరిగిందన్నారు. గతంలో ఫీడర్ కేటగిబీని బట్టి ఎంపిడిఓల పదోన్నతులలో ఏఓలకు 34 శాతం కేటాయింపులు ఉండేవన్నారు. ఈఓపిఆర్ఆర్‌డిలకు 33 శాతం నేరుగా ఎంపిడిఓల నియామకానికి 30 శాతం ఇతరులకు 3 శాతం కేటాయింపులు ఉండేవన్నారు. సంస్కరణల్లో భాగంగా ఎంపిడిఓలను నేరుగా నియామక కోట 30 శాతంను రద్దు చేశారన్నారు. దీనివల్ల పదోన్నతికి సంబంధించి ఎంపిడిఓ పదోన్నతిలో ఫీడర్ కేటగిరి ప్రకారం కోటాలో కేటాయించాలి ్సఉండగా ఒక వర్గం వారికి మాత్రమే 27 శాత ం కేటాయి ంపు చేయడం దారు ణమన్నారు. దీని వల్ల పరిపా లన అధికారు లకు కింది స్థాయి ఉద్యోగులకు పదోన్నతిలో నష్టం జరుగు తుం దన్నారు. ఈ నిష్పత్తి ప్రకారం పదోన్నతి ప్రక్రియ కొనసాగితే భవి ష్యతు ్తలో పరిపాలన స్థాయి నుంచి మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి పదోన్నతి అన్నది తీరని కలగా మిగిలి పోతుందన్నారు. ఇప్పటికైనా పం చాయితీరాజ్ ఉన్నతస్థాయి అధికారులు పదోన్నత నిష్పత్తిని సవరించి అందరికీ ఆమోద యోగ్యమైన నిర్ణయం తీసుకోవాలని ఏపిపిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరారు.